కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656
తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :26 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం మే 09, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్





**హైదరాబాద్,మే8(తెలుగు వెలుగు):** హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువు లను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపుని చ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ

వివరాలు 2లో



☛ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం ☛అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్ ☛దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి ☛సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

**న్యూఢిల్లీ,మే8(తెలుగు వెలుగు):** ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి

వివరాలు 2లో

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

☛వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
☛ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
☛పాల్గొన్న నలుగురు మంత్రులు



**ఖమ్మం,మే8(తెలుగు వెలుగు):**ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని

వివరాలు 2లో



## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

- ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు

**సూర్యాపేట,మే8(తెలుగు వెలుగు):** జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి

వివరాలు 2లో

# నగరంలో హైఅలర్ట్...



**హైదరాబాద్,మే8(తెలుగు వెలుగు):**ఈ నెల 10వ తేదీ నుంచి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రారంభ వేడుకలు నిర్వహించనున్న గచ్చిబౌలి స్టేడియంను ఆధీనం చేసుకున్న పోలీసులు అనువణువు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. పోటీలో పాల్గొనే అందగత్తెలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సందర్శించనుండడంతో ఆయా ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరు పర్యటించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి జితేందర్ ఇప్పటికే ఆదేశించిన విషయం తెలిసిందే. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు ఇప్పటికే పలుమార్లు పోలీసు అధికారులతో సమావేశం నిర్వహిం చారు. పోటీల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి చర్చించి, ఆదేశాలు జారీ చేశారు. పోటీలో పాల్గొనేందుకు 120 దేశాలకు చెందిన అందగత్తెలు ఇప్పటికే నగరానికి వచ్చారు. వారికి స్టార్ హెూటళ్లలో బస ఏర్పాటు చేశారు, హెూటళ్ల వద్ద, వారు ప్రయాణించే మార్గాల్లో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటన జరిగినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పోలీసులు భారీగా భద్రతను ఏర్పాటు చేశారు. సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ గజారావు భూపాల్ పోటీలకు భారీ భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలకు

వివరాలు 2లో



## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు : వీసీ సజ్జనార్

**హైదరాబాద్,మే8(తెలుగు వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు ఆధార్ కార్డు చూపిస్తే వారికి జీరో టికెట్ జారీ చేసి ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. అయితే చాలా ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు అప్డేట్ చేయించిన ఆధార్ చూపిస్తేనే జీరో టికెట్లు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రయాణికుడు

వివరాలు 2లో

## కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు



**హైదరాబాద్,మే8(తెలుగువెలుగు):** నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా మారిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈ దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్నదని మండిపడ్డారు. పెండ్లి పేరుచెప్పి పదో తరగతి ఫలితాలు వాయిదా వేయడం, పూటకో కారణం చెబుతూ నియామక పత్రాలు అందజేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రచార ఆర్భాటాలు పక్కనబెట్టి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.'దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా ఉంది ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి. కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురాన్ని లేకుండా చేస్తున్నది దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం. పది రోజుల్లో ఐదు సార్లు నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని వాయిదా వేసి, వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం. కొండంత సంతోషంతో హైదరాబాద్‌కు రావడం,

వివరాలు 2లో

# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

☛ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా ☛పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ



**న్యూఢిల్లీ,మే8(తెలుగు వెలుగు):** భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టస్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ- హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

## నగరంలో హైఅలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈవెంట్ కొనసాగుతుందని అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి కేటాయించిన హెూటళ్ల వద్ద కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అతిథులు స్టే చేసే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా ప్రకటించామని, వాటికి అనుగుణంగా సెక్యూరిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. అనుమతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో చాలా ప్రదేశాలను అతిథులు సందర్శిస్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉండవని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని తీసుకెళ్తామని చెప్పారు. సిఎం , గవర్నర్, మంత్రులు, వీవీఐపీ, వీఐపీలకు ప్రోటోకాల్ ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోర్స్‌ను తెప్పించామని అన్నారు. 31వ తేదీన మిస్ వరల్డ్ ఫైనల్ ఉండనుందని, దానికి అనుగుణంగా భద్రత చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

నిరాశతో వెనుతిరిగి పోవడం విద్యార్థుల వంతు అవుతున్నది.పెళ్ళి పేరు చెప్పి, పదో తరగతి ఫలితాలు వాయిదా వేయడం, పూటకో కారణం చెబుతూ, నియామక పత్రాలు అందజేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారింది. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ ప్రచార ఆర్భాటం పక్కన బెట్టి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లకు వెంటనే నియమక పత్రాలు అందించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో ప్రతిభ చాటి, ఏఈ, జేటీవోలుగా నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు.'

## అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

### - 109 దేశాల నుంచి కంటెస్టెన్‌ల రాక

**హైదరాబాద్,మే8(తెలుగు వెలుగు):** ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు- , అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యూరాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.



## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ టస్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు

### ఉగ్రవాదులు భారత్ వైపు చూస్తే నూకలు చెల్లినట్టే
### హెచ్చరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
### భారత సైన్యానికి సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న సీఎం

**హైదరాబాద్,మే8(తెలుగు వెలుగు):** భారత సార్వభౌమాధికారం వైపు కన్నెత్తి చూసినా అలాంటి వారికి ఈ భూమి మీద నూకలు చెల్లినట్టే అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉగ్రవాదులను హెచ్చరించారు. భారతీయ వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు ఉందన్నారు. భారత వీర జవానులు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ఉనికి లేకుండా చేయగలరని అన్నారు. భారతీయ సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను ఎవరూ ఆపలేరని, భారతదేశ రక్షణ కోసం మేమంతా ఒక్కటే అన్నారు. వీర జవానులు ఏ చర్య తీసుకున్నా అందుకు మద్దతుగా వారి వెంట నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి ముందుండి ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి చిత్రపటాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వీర జవానులకు దేశం అండగా నిలబడుతుందని ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్‌కు గట్టిగా హెచ్చరించారు. భారత వీర జవానులకు దేశ ప్రజలందరూ అండగా ఉన్నామని, భారత దేశ సార్వభౌమాధికారం మీద ఎవరు దాడి చేసినా వారిని వదలిపెట్టబోమనే సందేశాన్ని ఈ తెలంగాణ గడ్డమీద నుంచి ఇవ్వడానికే ఈ ర్యాలీ నిర్వహించామని చెప్పారు. భారత వీర జవాన్లకు అండగా నిలబడి, వారికి ఒక స్ఫూర్తిని ఇవ్వడానికి ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాల ప్రతినిధులు, మాజీ ఆర్మీ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యోగులంతా వేలాదిగా ఈ సంఘీభావ ర్యాలీకి తరలివచ్చి మన సైనికులకు అండగా నిలిచినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు, పాకిస్తాన్ పాలకులతో పాటు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి ఈ దేశ సార్వభౌమాధికారంపై దాడి చేయాలనుకున్న ప్రతి ఒక్కరికీ ఈ ర్యాలీ ద్వారా హెచ్చరిస్తున్నాం అన్నారు. మా వైపు కన్నెత్తి చూసినా ఈ భూమి మీద మీకు నూకలు చెల్లినట్టే అన్నారు. ఈ భూమి మీద నివసించడానికి మీరు అర్హత కోల్పోయినట్టే అని అన్నారు. శాంతి ద్వారానే బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందాం అని, పాకిస్తాన్‌కు సైతం స్వతంత్రం వచ్చిందంటే అమరుడైన మహాత్మాగాంధీ శాంతియుత పోరాటం వల్లే అన్నారు. అమరుడైన మహాత్మాగాంధీ శాంతి సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న 140 కోట్ల భారతీయులు ప్రపంచంలో శాంతిని



కోరుకుంటూ అభివృద్ధి పథం వైపు దేశాన్ని నడిపించాలని కోరుకుంటున్నారని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా, ఒక గొప్ప స్ఫూర్తినిచ్చే దేశంగా నిలబెట్టాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మా శాంతిని, మా శాంతి ఆకాంక్షను, చేతగాని తనంగా ఎవరైనా భావిస్తే, మా భూ భాగంలో కాలుమోపి మా ఆడబిడ్డల నుదిటి సిందూరాన్ని తుడిచివేయాలని అనుకుంటే వారిని నేలమట్టం చేసే శక్తి మా వీర సైనికులకు ఉందన్నారు. వారికి 140 కోట్ల భారతీయులు అండంగా నిలబడుతారు. జై హింద్ అంటూ ముగించారు. ఈ ర్యాలీలో మంత్రివర్గ సహచరులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన ప్రతినిధులు, మాజీ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైె విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు- చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు- చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజ నర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్స్‌లు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతు న్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే టిఆర్‌ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు : వీసీ సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)



ఇదే విషయంపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను ప్రశ్నించారు. తెలంగాణాలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు జీరో టికెట్ కోసం ఆధార్ ఉంటే చాలా..? ఖచ్చితంగా అప్డేట్ ఆధార్ కావాలా..? దయచేసి నిర్ధారించండి అని సజ్జనార్‌ను సదరు ప్రయాణికుడు కోరారు.దీనిపై ఎండీ సజ్జనార్ స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, తదితర గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించి జీరో టికెట్లను తీసుకోవచ్చు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా సదుపాయం స్కీమ్ అమలుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు అని వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు.

తెలుగు-వెలుగు

శుక్రవారం, 09 మే 2025



## కాంగ్రెస్ నాయకుడు కుమార్తె పెళ్లికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు



షాద్ నగర్ పట్టణంలో రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో అంతిరెడ్డి గూడ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లేష్ గౌడ్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, నర్శింలు, రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు..

## పదోన్నతిపై బదిలీ అయిన రాజారత్నంకు ఘన సన్మానం



షాద్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు వ్యవసాయ శాఖ ఏడిఏ రాజారత్నం ఎనలేని సేవలందించారని వ్యవసాయ శాఖ అధికారులు కొనియాడారు. నారాయణపేట జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ)లో డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ గా పదోన్నతి పై వెళుతున్న రాజారత్నం ను వ్యవసాయ అధికారులతో పాటు డీలర్లు ఘనంగా సన్మానించారు. వ్యవసాయ శాఖ ఏడిఏ గా ఆయన రైతులకు అందించిన సేవలను కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ నర్సింహారావు గారు ,మహబూబ్నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ గారు , వివిధ మండల వ్యవసాయ అధికారులు నిశాంత్ కుమార్, రాజేందర్ రెడ్డి ,గోపాల్ ,సురేష్ రెడ్డి ,శోభా వివిధ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు డీలర్లు పాల్గొన్నారు.

## షాద్ నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులుగా నిశాంత్ కుమార్ బాధ్యతలు





షాద్ నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులుగా (ఏడిఏ) అదన పు బాధ్యతలు స్వీకరించిన ఫరూక్ గర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్. వ్యవసాయ శాఖలో మంచి అను భవం కలిగిన నిశాంత్ కుమార్ ఇన్చార్జి బాధ్యతలను స్వీకరి ంచారు. ఈ స్థానంలో రెగ్యులర్ గా మరో అధికారి వచ్చేవరకు పూర్తి బాధ్యతలను మిషన్ కుమార్ సమీక్షిస్తారు. నిశాంత్ కుమార్కు తోటి సిబ్బంది ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు..

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నేడు డా" బీ. ఆర్ అంబేద్కర్ సచివాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు రాష్ట రవాణా మరియు బీసీ సంక్షేమం శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లేడ్ – చౌదరిగూడ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నేత కే. కే. కృష్ణ పాల్గొన్నారు.





## విద్యార్థులు, యువత వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు (టీయూడబ్ల్యూజే -ఐజేయూ) ఎం డి సలీమ్ పాషా పిలుపు

**తెలుగు వెలుగు మే 8:** గురువారం నాడు మోకీల గ్రామంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ శిక్షణా తరగతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆటలపై దృష్టి పెట్టి సెల్ ఫోన్, టీవీ లకు దూరం అవ్వాలన్నారు.ఇలాంటి వేసవి శిబిరాల ద్వారా కోచ్ ల ద్వారా మంచి శిక్షణా పొంది,మెళుకువలు తెలుసుకొని వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలన్నారు.గతంలో వేసవి క్రీడా శిబిరాలు గ్రేటర్ హైదరాబాద్, అర్బన్ ప్రాంతలకే పరిమితం అయ్యేవని,నేడు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం శుభ పరిణామం అన్నారు.మట్టిలో మాణిక్యాలను వెలికితియాటానికి ఇలాంటి శిబిరాలు దోహదం చేస్తాయాన్నారు.మోకీల గ్రామానికి చెందిన ప్రముఖ ఉపాధ్యాయ సంఘ నేత,ఎందరో యువ క్రీడాకారులను తీర్చిదిద్దిన పాప గారి ఆశీర్వాదం ప్రత్యేక చొరవ తీసుకుని ఈ క్రీడా శిబిరం విజయవంతం చేయటానికి చేస్తున్న కృషిని సలీమ్ పాషా కొనియాడారు. స్వతహాగా క్రీడాకారునిగా,క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నా శిబిరం ఇంచార్జ్ పాప గారి ఆశీర్వాదం సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.ఈ శిబిరంలో పాల్గొంటున్న వారు భవిష్యత్తులో బాగా రాణించాలని, ఈ ప్రాంతానికి,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు, కోచ్ లకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించి వారందరికీ అభినందించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయ అవార్డు గ్రహీత,శిబిరం ఇంచార్జ్ పాప గారి ఆశీర్వాదం మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ప్రతి ఏటా ఈ వేసవి శిభిరాన్నీ నిర్వహిస్తున్నట్లు,13 సంవత్సరాలుగా కొనసాగుతుందన్నదన్నారు.గ్రామంలో క్రీడా ప్రాంగణానికి మంచి,స్థలాన్ని కేటాయించి,అన్ని సౌకర్యాలు కల్పించిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రతి రోజు మోకీల,కొండకల్,బుల్కాపూర్,వెలిమేల,మోకీల తండా, కొండకల్ తండా ల నుండి సుమారు 50 మంది హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

## కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించే పార్టీ బిజెపి..

- సిద్ధాంతం కోసం నిలబడే కార్యకర్తలకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



భారతీయ జనతా పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రణధీర్ గౌడ్ ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అన్ని పార్టీల కన్న భిన్నమైందని,కష్టపడి పని చేసే కార్యకర్తలను గుర్తిస్తుందని అన్నారు. రణధీర్ గతంలో సంఘ కార్యకర్తగా ఏబీవీపీ కార్యకర్తగా పని చేస్తూ పోలింగ్ భూత్ అధ్యక్షుడిగా రాజకీయ జీవితం ప్రారంభించి, మండల ఉపాధ్యక్షుడు, యువమోర్చా మండల అధ్యక్షునిగా, జిల్లా యువమోర్చ కార్యదర్శిగా పని చేసారని, వారికి ఆ అనుభవంతోనే మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారని, ఈ సందర్భంగా రణధీర్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.వారి నేతృవత్వములో మున్సిపాలిటీ లో పార్టీ బలోపేతం కావాలని ఆకాంక్షించారు.అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సిద్ధాంతం కోసం నిలబడిన నాయకులకే పార్టీ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు వ్యక్తుల కోసం కాకుండా సిద్ధాంతం కోసం నిలబడాలని అన్నారు.పార్టీ లో ఏమైనా సమస్యలు ఉండొచ్చు కానీ కష్టపడి పని చేసే నాయకులను పార్టీ గుర్తిస్తుందని అన్నారు. అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా రణధీర్ గౌడ్ మాట్లాడుతూ నా మీద విశ్వాసం తో నాకు మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించడానికి సహకరించిన శ్రీవర్ధన్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. శ్రీవర్ధన్ అన్న మార్గదర్శకమే మాకు ప్రేరణ అని, ఎన్ని వడిదుడుకులు వచ్చినా పార్టీ సిద్ధాంతం కోసం నిలబడతానని అన్నారు

## మాస్‌లైన్ నాయకురాలు ధర్మల లక్ష్మక్క మృతి



**తెలుగు వెలుగు ప్రతినిధి, (అశ్వారావుపేట):** మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ దర్మల లక్ష్మక్క గురువారం మరణించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ లక్ష్మక్క పార్థీవదేహంపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గోకనపల్లి ప్రభాకర్ ఎర్రజెండాను కప్పి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల పైగా ఉద్యమానికి సహకారాన్ని అందించారని కామ్రేడ్ లక్ష్మక్క లేని లోటు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ క్రమంలో కామ్రేడ్ అర్జున్. ముత్యాలరావు, కారం భాస్కర్, స్థానిక నాయకులు పాల్గొని లక్ష్మక్కకు ఘనమైన నివాళులు అర్పించారు.

## వనంపల్లి, గుర్రం పల్లి గ్రామంలో బీసీ సేన నూతన మహిళా కమిటీలు ఏర్పాటు

- గ్రామాల్లో రోజు రోజుకు పెంచుతున్న బీసీ చైతన్యం




ఈరోజు జిల్లేడు చౌదరిగూడ మండల బీసీ సేన ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ప్యాట్ జయ శ్రీకాంత్ నాయకత్వంలో వనంపల్లి గుర్రంపల్లిలో బీసీ సేన గ్రామ స్థాయి సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీసీ సేన నూతన గ్రామ కమిటీలను ప్రకటించి, కొత్త బాధ్యతలను గ్రామ స్థాయి నాయకులకు అప్పగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ సభను ఉద్దేశిస్తూ మాట్లాడారు“బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సమాజంలో స్థానం లభించేంత వరకు మా ఉద్యమం నిలిచిపోదు. బీసీ వర్గాలు ఎన్నో సంవత్సరాలుగా అన్యాయాలకు గురవుతూనే ఉన్నాయి. మేము ఆ అన్యాయాలను ప్రశ్నించడానికి, బీసీల గొంతు ప్రపంచానికి వినిపించేలా చేయడానికి బీసీ సేన ఏర్పడింది. ప్రతి గ్రామంలో బీసీ చైతన్యం రగిలించాలి. ప్రతి ఇంటికీ మా ఆవేదనను, ఆశయాన్ని చేరవేయాలి. ప్రభుత్వ పథకాల ప్రాధాన్యత బీసీలకు గలదనేలా పట్టుబట్టాలి.”అలాగే ఆయన కొత్త కమిటీకి అభినందనలు తెలియజేస్తూ, వారి బాధ్యతలు ఎంత ముఖ్యమైనవో గుర్తు చేశారు. గ్రామ స్థాయిలో బలమైన కమిటీలు ఉండటం వల్లే ఉద్యమం వేగంగా ముందుకు సాగుతుందని, ప్రతి బీసీ కుటుంబాన్ని చేరే ఉద్యమంగానే ఇది మారాలనిఅన్నారు.ఈ సమావేశంలో మహిళా మండల అధ్యక్షులు ప్యాట జయ శ్రీకాంత్ మాట్లాడుతూ బీసీ సేనను గ్రామాల్లో మరింత బలపర్చే దిశగా ఈ సమావేశం ఒక దిశానిర్దేశకంగా నిలిచింది. చివరిగా నాయకులందరూ బీసీ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగించాలని, బీసీ సమాజాన్ని ఆత్మవిశ్వాసంతో నడిపించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు వనంపల్లి కమిటీ లో బి మమత,లావణ్య,నవనీత అనిత తదితరులు ముఖ్యనాయకులుగా ఎన్నుకున్నారు.గుర్రంపల్లి లో రమాదేవి,అనసుజ,లక్ష్మమ్మ,యాదమ్మ తదితరులను ముఖ్యులుగా ఎన్నుకున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఈ రోజు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొని గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వ శక్తులు రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగా సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రతి పౌరుడు ఉన్నత స్థానానికి ఎదిగేందుకు అవకాశాలు కల్పించబడ్డాయి అని తెలిపారు. అందరికీ రాజ్యాంగ పరిరక్షణ నినాదం కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటి చెప్పడానికే దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రావిర్యాల గ్రామంలో ఇప్పటికే 47 లక్షల నిధులను మంజూరి చేసి పనులు పూర్తి చేశామని తెలిపారు. దశలవారీగా అందరూ అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,నందిగామ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు,మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, కొంకళ్ళ చెన్నయ్య, పురుషోత్తం రెడ్డి,జితేందర్ రెడ్డి,రోహిత్ రెడ్డి,కొమ్ము కృష్ణ,అందే మోహన్, ముబారక్ అలీ ఖాన్ , సీతారాం,తుపాకుల శేఖర్,మాజీ సర్పంచులు నర్సప్ప గూడ కృష్ణ, నర్సింహులు,స్థానిక నాయకులు నీలయ్య,శివ కుమార్, జంగయ్య,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత: వివరాలు తెలిపిన సిఐ పి నాగరాజు

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అక్రమంగా తరలిస్తున్న 2.75లక్షల విలువ చేసే గంజాయిని స్థానిక పోలీస్‌లు గురువారం పట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పట్టుబడ్డ వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న గంజాయిని సిఐ నాగరాజు మీడియా ముందు హాజరు పర్చి వివరాలు తెలిపారు. నిషేదిత గంజాయిని ఏడుగురు వ్యక్తులు మూడు మోటారు సైకిళ్లపై ఊట్లపల్లి వైపు నుండి అశ్వారావుపేట వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా అశ్వారావుపేట పోలీసులు భద్రాచలం రోడ్డులోని హెచ్‌పి పెట్రోలు బంకు వద్ద పట్టుకుని విచారించారు. వీరి వద్ద నుండి 5.5 కేజీల గంజాయి, ఆరు సెల్‌ఫోన్‌లు, మూడు మోటారు సైకిళు ్ళ స్వాదీనపరచుకున్నట్లు తెలిపారు. పోలీస్‌లు పట్టుబడిన వారిలో అశ్వారావుపేటకు చెందిన షేక్ ఫిరోజ్ ఖాన్, గండికోట ప్రభు కుమార్, పసుపులేటి గోపీచంద్, జంగారెడ్డిగూడెంకు చెందిన పుట్టా జగదీష్, ఇర్లపాడుకు చెందిన ఆవుల సుధీర్ రెడ్డి, ఉప్పలూరుకు చెందిన తిరువీధుల కార్తీక్, హైదరాబాద్‌కు చెందిన బుల్లా సంజయ్ లు ఉండగా వీరితో పాటు పరారీలో ఉన్న గంజాయి వ్యాపారి అయిన రాము, కొంత మంది నియోగదారులు ఉన్నారని తెలిసిందని సిఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాయతి రాజు, హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర రావు, కానిస్టేబుళ్ళు హరిబాబు, కృష్ణ ప్రసాద్, రమేష్ రావు, రామకృష్ణ, నరేష్ బాబు, భానుచందర్, వెంకటేశ్వరరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పత్రిక స్వేచ్ఛను అణిచివేయడం సరికాదు.

- సాక్షి ఎడిటర్ ఇంట్లో తనిఖీలు అమానుషం..
- టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డిజిల్లా కమిటీ..






పత్రికల స్వేచ్ఛను అణిచివేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖుని చేయడమే, సాక్షి ఎడిటర్ ఇంట్లో ఏపీ పోలీసుల తనిఖీలు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) రంగారెడ్డిజిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిద్దెల సత్యనారాయణ మైల సైదులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఓ బాధ్యత గల పత్రికా ఎడిటర్ ఇంట్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేయడం సరికాదన్నారు. నిబంధనలు, ప్రజాస్వామ్య పద్దతులకు తిరోదకాలిస్తూ జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా పోలీసులు వ్యవహారించడం అమానుషమన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా జర్నలిస్టులను భయపెట్టాలనే ఉద్దేశంతో పోలీసులు చట్టానికి విరుద్ధంగా వ్యవహారించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. తప్పు చేస్తే నిబంధనల ప్రకారం నడుచుకోవాలే కానీ ఏకపక్షంగా ఇళ్లలోకి చొరబడటం ఏమిటని ప్రశ్నించారు. ఎడిటర్ ధనుంజయరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.

# వివేకానంద నగర్ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కార్పొరేటర్లు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని శ్రీనివాస్ నగర్ మెడికల్ సొసైటీ, వివేకానంద నగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైపు లైను కు సంబంధించి 35 లక్షలతో చేపట్టనున్న పనులకు గాను ఆల్విన్ కాలనీ ఫేస్ నల్ల పోచమ్మ గుడి దగ్గర స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన పనులను వర్షాకాలం రాకముందే వీలైనంత తొందరగా నాణ్యతతో చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %డ% ఎస్ బి అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు, సివరేజ్ బోర్డు అధికారులు, మేనేజర్లు ప్రియాంక, ఝాన్సీ, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, ఆల్విన్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కమల ప్రసన్న నగర్ అధ్యక్షులు చంద్రశేఖర్, మాధవరం నగర్ కాలనీ అధ్యక్షులు రమణారెడ్డి, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, రాఘవులు, మోహన్ రావు, సత్యనారాయణ, విద్యాసాగర్, వెంకటేశ్వరరావు రామచందర్, శ్యామ్ రావు, బాబు, రమేష్ రావు,రాజు, సోమేశ్, సుబ్బారావు, బండప్ప, కనకయ్య, యాదయ్య, కుమార్, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జారె

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో పర్యటించారు. ఈ క్రమంలో దమ్మపేట మండలం పూసుకుంట, కట్కూరు గిరిజన గ్రామాలను బాహ్య ప్రపంచానికి అనుసంధానం చేయడం కోసం ముమ్మరంగా జరుగుతున్న బిటి రహదారి పనులు పరిశీలించారు. అనంతరం ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో సురభి వారి వివాహ వేడుక, ములకలపల్లిలో చిట్టిబొమ్మ వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వారి చేతులతో షన్ను శ్రీ మెడికల్ జిరాక్స్ నూతన షాప్ ప్రారంభించారు. దమ్మపేట మండలం బాలరాజుగూడెం గ్రామంలో ఎమ్మెల్యే మిత్రులు కల్లూరి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా "ఏడు వాహనాల" వెంకన్న కళ్యాణ మహోత్సవం





**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి కెనాల్ రోడ్డు గల శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి (ఏడు వాహనాల వెంకన్న) వార్షిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గురువారం ఎస్ వి ఆర్ ఫ్రూట్స్ కంపెనీ నిర్వహణలో ఆలయ అర్చకులు భోగేశ్వర స్వామి ఆధ్వర్యంలో కళ్యాణబ్రహ్మ ఆగమ బ్రహ్మ రామకృష్ణ శర్మ బ్రహ్మత్వంలో కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎస్ వి ఆర్ ఫ్రూట్స్ ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు.ఉదయం స్వామి,అమ్మ వార్లను పెండ్లికొడుకు, పెండ్లి కుమార్తెను చేయగా రాత్రి మహేంద్రవాడక చెందిన సత్తి పాపిరెడ్డి అరుణ దంపతులు స్వామివారి కళ్యాణానికి కళ్యాణ దంపతులుగా వ్యవహరించడం జరిగింది. కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి సతీ సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని భక్తి పారవశ్యంతో పులకింతులయ్యారు.ఈ సందర్భంగా అర్చకులు భోగేశ్వరస్వామి మాట్లాడుతూ శనివారం సదస్యం,సోమవారం శ్రీ చక్రస్నానం,పూర్ణాహుతి నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలను మల్లిడి కృష్ణారెడ్డి (మయూరి కృష్ణారెడ్డి), కలిదిండి రాము (సిద్ధాంతి), లక్ష్మీ, తేతల వీర వెంకట వీరాఘవరెడ్డి, సూరంపూడి సూరిబాబు, భక్త బృందం పర్యవేక్షించారు.

# ఇంద్రానగర్లో మంచినీటి నల్లాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ రావు..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ లో మంచినీటి పైప్లైన్ ద్వారా కాలనీలో నల్లాలు ఏర్పాటు చేసి తాగునీరుకి ఇబ్బంది లేకుండా నల్లా నీటి విడుదలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఒకప్పుడు ఇందిరానగర్ ప్రాంతం సరైన మంచి నీరు, డ్రైనేజ్, విద్యుత్ వ్యవస్థ లేక ఎంతో అల్లాడుతుండే వారమని కానీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో కాలనీ రూపురేఖలు మారిపోయాయని ఈ విధంగా అన్ని సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. కాలనీ అధ్యక్షుడు గిరి , నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సంకాప్రసాద్ను పరామర్శించిన తాటి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఇటీవల మండలంలోని నారావారిగూడెం సమీపంలో సంకా ప్రసాద్ కారు ప్రమాదానికి గురయ్యారు. దీంతో ఆయన అశ్వారావుపేట సంక ప్రసాద్ నివాసానికి వచ్చి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, కాసాని చంద్రమోహన్, టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అన్యాయం జరిగితే సహించను: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** ప్రభుత్వ ఆలోచన చేసిన విధంగా రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజ కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రైతు సేవా కేంద్రంలో అనపర్తి, బిక్కవోలు మండలాల అగ్రికల్చర్ అధికారులు సిబ్బందితో ఎమ్మెల్యే నల్లమిల్లి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలులో రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఎమ్మెల్యే నల్లమిల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.మీ డ్యూటీ ఏమిటంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన మీరు రైతు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మీపై వుందన్నారు.మీకు పరిష్కారం కానీ సమస్యను నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదంటూ తీవ్రంగా ప్రశ్నించారు.మూడు రోజుల క్రితం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మూడు జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించి స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఎమ్మెల్యే హెచ్చరించారు.అధికారులు ఏవో సాకులు చెప్పినప్పటికీ ఎమ్మెల్యే రైతులకు ఎదురవుతున్న సమస్యల పై నిలదీశారు. రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ధాన్యం కొనుగోలుకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ అది పాటించకపోవడం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి మండిపడ్డారు. రివ్యూ లో కనిపించిన స్పష్టమైన లోపాలు జాయింట్ కలెక్టర్ తీసుకెళ్లడం జరుగుతుందని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కొనుగోలు పూర్తయ్య వరకు మానిటరింగ్ చేయడం జరుగుతుందని రైతులకు న్యాయం జరిగే వరకూ ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.



# పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ వివిధ వార్డ్ లకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.బేబీ ఆఫ్ సులేఖే /బాలాజీ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.బేబీ ఆఫ్ సులేఖే / బాలాజీ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.వెంకట్రాములు /రాజేష్ కుమార్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.ఫణి కుమార్ /శ్రీనివాస్ ఆచార్య కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.మహమ్మద్ రఫీ /మూస్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.బేబీ ఆఫ్ శిరీష్ /అబ్దుల్ జలీల్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.గుంద్రటి స్ఫూర్తి / అనిల్ కుమార్ కు (చికిత్స) నిమిత్తం 58000 రూపాయల చెక్కును.అబ్దుల్ రషీద్ /అజీమ్ కు (చికిత్స) నిమిత్తం 56000 రూపాయల చెక్కును.టీ . భీమేశ్వర/టి . తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 51000 రూపాయల చెక్కును.టీ . వేంకటన్న /టి . నర్సన్న కు (చికిత్స) నిమిత్తం 51000 రూపాయల చెక్కును.బి . అశ్విని /వాసుదేవ్ కు (చికిత్స) నిమిత్తం 48000 రూపాయల చెక్కును.బోయ మహేష్ / బోయ శంకరన్న కు (చికిత్స) నిమిత్తం 44000 రూపాయల చెక్కును.ఊర్మిళ / టి . నరేష్ కు (చికిత్స) నిమిత్తం 44000 రూపాయల చెక్కును.ప్రవీణ్ /మాలిక నవీద్ కు (చికిత్స) నిమిత్తం 40000 రూపాయల చెక్కును.మండ్ల రమాదేవి /మండ్ల సాయి బాబా (చికిత్స) నిమిత్తం 34000 రూపాయల చెక్కును.సి. జగన్నాథ రెడ్డి /సి. లక్ష్మీ రెడ్డి (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.లేట్ లక్ష్మన్న / జయమ్మ (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.బోరివేలి మాసూన్ బీ/ లేబుల్ (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.షేక్ హమీద్ బేగం /మహమ్మద్ గౌస్ (చికిత్స) నిమిత్తం 19000 రూపాయల చెక్కును.హనుమంతు /రామన్న (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును.శారద జంగయ్య (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును. భాగ్యమ్మ /బీసన్న (చికిత్స) నిమిత్తం 14500 రూపాయల చెక్కును.ఉమ మహేశ్వరి/మంజునాథ్ (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.ప్రవీణ్ /బస్వరాజు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.మహబూబ్ అహ్మద్/ ఖాసిం (చికిత్స) నిమిత్తం 9500 రూపాయల చెక్కును.వెంకట్రాములు /సవారన్న (చికిత్స) నిమిత్తం 9000 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ , జిల్లా సీనియర్ నేత రమేష్ నాయుడు,మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి ,నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్ గుర్రెడ్డి ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్తాన్ తో పెరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా అనపర్తి ఏరియా ఆసుపత్రి ఆవరణలో సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. గురువారం మాక్ డ్రిల్ లో భాగంగా గాయపడిన వ్యక్తులను ఆసుపత్రికి తీసుకుని వచ్చినపుడు ఏ విధంగా చికిత్స అందించాలి అనేదానిపై ప్రాక్టికల్ గా చేసి చూపించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రిలో ఉండవలసిన అన్ని పరికరాలు అంటే ఆక్సిజన్, సిలిండర్స్, కాన్సన్ట్రేటర్స్, మానిటర్లు, వెంటిలేటర్, ఈసీజీ మిషన్స్, బెడ్లు, మందులు,ఆపరేషన్ సామాగ్రి, ఇతరేతర సామాగ్రి అంతా పరిశీలించి సిద్ధం చేసినట్లు రామ గుర్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రజిని, సునీత, సరోజినీ, ఇతర వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.





## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వదించిన జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి :** సాకల్ పల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య కూతురు వివాహం గోపాల్ పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**వనపర్తి:**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కొత్తకోట మండల కేంద్రంలోని బి పి ఆర్ గార్డెన్ లో నిర్వహించిన వెల్టూరు గ్రామానికి చెందిన మూలమల్ల బీరన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి గార్డెన్స్ లో నిర్వహించిన రాజేష్ కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వద్దకు వెళ్లను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణం ఆర్ జి గార్డెన్స్ లో నిర్వహించిన నాకన్నా యాదవ్ కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో నిర్వహించిన ఏర్పుల బాలస్వామి యాదవ్ కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి:**పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ శివరాజ్ తల్లి మహాదేవమ్మ మరణించిన విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఇంటి పెద్ద ను కోల్పోయిన బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు మద్దిగట్ల మాజీ సర్పంచ్ చెన్నకేశవులు,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, పెద్దమందడి మండల్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంకటేష్ సాగర్ ,సీనియర్ నాయకులు కాస్మల్లి, కేశవులు , రమేష్ ,పెద్ద వెంకటన్న, మన్యం, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న బాల్య మిత్రులు

**పలిమెల : మే 08 :** మండలం పంకేన గగ్రామంలో పేద కుటుంబానికి చెందిన పాగే మధుకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతనికి భార్య ఒక నెల పాప, ఉంది మిత్రుని మరణ వార్త సమాచారాన్ని తెలుసుకున్న 2012 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన కొంతమంది స్నేహితులు వారి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. తమ స్నేహితుని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదారుస్తూ వారికి ఆర్థిక సహాయాన్ని చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహితులు రత్నం లక్ష్మణ్, సాగర్, రజనీకాంత్, చంద్రశేఖర్, రాజేష్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.



# అణగదొక్కాలని చూసిన కొద్దీ ఎదిగిన ప్రజానేత మూలారెడ్డి

**• ఘనంగా రాజకీయ దురంధరుడు మూలారెడ్డి జయంతి**

**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (స్పెషల్ న్యూస్, అనపర్తి):** రాజకీయ దురంధరుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు, దివంగత మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలా రెడ్డి జయంతి వేడుకలు పెద్ద ఎత్తున అనపర్తి నియోజకవర్గంలో నిర్వహించారు.మూలారెడ్డి తనయుడే అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.సోషల్ మీడియా ప్రభావం అంతగా లేని ఆ రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా మూలారెడ్డి సమర్థవంతమైన ప్రజా నేతగా గుర్తింపు పొందారు.కాంగ్రెస్ ప్రభంజనం,ఆ పార్టీకి మంచి పట్టు ఉన్న నియోజకవర్గం అనపర్తి కావడంతో మూలా రెడ్డి ఎన్నో అవాంతరాలు సైతం ఎదుర్కొని ముందుకు సాగారు.టిడిపికి చెందిన మూలారెడ్డిని అణగదొక్కాలని ఎంతో మంది పెద్దలు ఆనాడు విఫల ప్రయత్నం చేసి విఫలమయ్యారు.దీనికి ప్రధాన కారణం మూలారెడ్డి గెలిచిన,ఓడినా ఏనాడూ తమ పార్టీ నేతలు,కార్యకర్తలు, అభిమానులను అంటు పెట్టుకుని ఉండటమే గాక ఆపదలో ఉన్నారంటే అర క్షణంలో వాలిపోయే వ్యక్తిత్వం కావడంతో ఆయన తిరుగులేని నాయకుడిగా అనపర్తిలో ఎదిగారనడం అతిశయోక్తి కాదు.అందుకేనేమో మూలారెడ్డిని పార్టీలకతీతంగా అందరూ అభిమానించే వారు, నేటికీ అభిమానిస్తున్నారు.1970 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ గా మొట్టమొదటి సారి సర్పంచ్ గా విజయం సాధించారు.అంతటితో ఆగకుండా రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ









టిడిపి తరపున 1983 లో తొలిసారిగా ఎమ్మెల్యేకి పోటీ చేసి విజయం సాధించారు.1983 నుంచి 2009 మధ్యలో ఏడుసార్లు టిడిపి పార్టీ తరపున పోటీ చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనపర్తి చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించిన నేత, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దివంగత మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలా రెడ్డి.ఆరోగ్య,వివిధ కారణాల రీత్యా 2014 లో తన కుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి పార్టీ సీటు ఇప్పించడమే గాక తన విశేష కృషితో విజయం సాధించే విధంగా తమ రాజకీయ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ తమ చతురత చాటిన రాజకీయ మేధావి మూలా రెడ్డి.ఆనాడు రాజకీయంగా మూలా రెడ్డి తో నడిచిన నేతలు, కార్యకర్తలు, అభిమానులు నేటికీ ఆయన కుటుంబం వెంటే నడవడం రాజకీయ చరిత్రలో ఒక మైలు రాయిగా చెప్పవచ్చు.కాగా గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా మూలారెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనపర్తి మండలం రామవరంలోని తమ స్వగృహంలో మూలారెడ్డి తనయుడు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, సతీమణి సత్యవతి, మనుమడు, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కుటుంబ సభ్యులు మూలారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామవరంలో మూలారెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి నివాళు లర్పించారు.తదనంతరం అనపర్తి ఏరియా హాస్పిటల్ లో మూలారెడ్డి జయంతి పురస్కరించుకుని ఎమ్మెల్యే నల్లమిల్లి రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు, కర్రి శేషారత్నం, ఓగిరెడ్డి రాధ, షేక్ దరియా, తేనెల శ్రీను, మామిడిశెట్టి శ్రీను, బాబురావు పెద్ద ఎత్తున కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికైన సి మణివీర్, మధులిక తేజలకు సన్మానం

**• ఘనంగా సన్మానించిన షాద్ నగర్ పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు • కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కొత్త రవి • యువత జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపిక ఇవ్వడం చాలా సంతోషకరం... ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి • పట్టణానికి చెందిన ఇద్దరు ఒకేసారి జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎన్నిక కావడం షాద్ నగర్ కే గర్వకారణం • బార్ అసోసియేషన్ షాద్ నగర్ జిల్లా కోర్ట్ ప్రెసిడెంట్ నర్వ వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమం**

షాద్ నగర్ పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, షాద్ నగర్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మంగు మోహన్ రావు అల్లుడు సి మణి వీర్, పట్టణానికి చెందిన వ్యాపారవేత్త డాకన్నా ప్రభాకర్, అంబిక దంపతుల కుమార్తె మధులిక తేజ (సోనీ) నూతనంగా జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికవడం షాద్ నగర్ పట్టణానికే గర్వకారణమని న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ





వేణుగోపాలరావు అన్నారు. నూతనంగా ఎంపికైన జూనియర్ సివిల్ జడ్జిల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రస్తుతం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కొత్త రవి హాజరయ్యారు. మణివీర్ మరియు మధులిక తేజ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనందువలన పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ లో సమావేశం నిర్వహించి వారిద్దరిని ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి మాట్లాడుతూ యువత న్యాయవాద వృత్తిలోకి వచ్చి కష్టపడి చదివి ఇలా జడ్జి పోస్టులకు ఎంపిక ఇవ్వడం చాలా సంతోషంగా ఉంటుందని, ఎవరికి ఏ రకమైన ప్రోత్సాహకాలు కావాలన్నా అందరం కలిసికట్టుగా అందించాలని న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ చిన్నతనంలోనే జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపిక కావడం చాలా సంతోషకరమని, బాగా కష్టపడి, అత్యద్భుతమైన నైపుణ్యాలను ప్రదర్శించి, న్యాయమూర్తులుగా అందరికీ పక్షపాత వైఖరి లేకుండా న్యాయం అందించాలని, జూనియర్ సివిల్ జడ్జి నుండి మరింత ఎత్తుకు ఎదగాలని, షాద్ నగర్ పట్టణానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు చీపిరి చంద్రశేఖర్, కోశాధికారి లింగం గౌడ్, సహాయ కార్యదర్శి అంతరం నరసింహులు, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ రహమత్, లైబ్రరీ సెక్రెటరీ బొమ్మ గళ్ళ రమేష్, లేడీ రిప్రజెంటేటివ్ కోటి జయమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పబ్బే శ్రీశైలం, శ్రీనివాసులు, విజయ్ కుమార్ గౌడ్, , రూప్ సింగ్, విజయ భాస్కర్ లతోపాటు న్యాయవాదులు డి నరసింహులు, శివరాములు గౌడ్, ఎం.ఎ. కరీం, కంచి రాజగోపాల్, చెంది మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పాతపల్లి కృష్ణారెడ్డి, కొట్టె గంగాధర్, కక్కునూరు వెంకటేష్ గుప్తా, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాసులు మనోహర్ రెడ్డి, చెట్ల శంకర్, మర్రి శంకరయ్య, విజయ్ భాస్కర్ గౌడ్, కోరె శంకరయ్య, ఇంజమూరి నర్సింలు, శ్రీనివాసమూర్తి కానుగు మదన్మోహన్, గడ్డమీది రమేష్ కుమార్, ఎం భాస్కర్ యాదవ్, గంతల నాగరాజు ఎం నరేంద్రనాథ్, సురేందర్, గణేష్, వినీల్ కుమార్ ఆంజనేయులు గౌడ్, రాఘవేంద్ర చారి, సుండు శేఖర్ యాదవ్, లింగారం లక్ష్మయ్య, శివ కుమార్, జి సాయి చరణ్ గౌడ్, శ్రీనివాస్, అరుణ్ కుమార్ అనిల్ కుమార్, మహిళా న్యాయవాదులు లావణ్య, ప్రణయలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మనాల మోహన్ రెడ్డి



**ఏర్గట్ల మండల (తెలుగు వెలుగు):** ఇటీవల మరణించిన దాసరి ముత్తెన్న కుటుంబాన్ని పరామర్శించారుజుంగల సర్పంచ్ గారి నానమ్మ మరణించింది వారి కుటుంబాన్ని పరామర్శించారు గడ్డం జీవన్ రెడ్డి గారి తండ్రిగారు ఆరోగ్యం బాగోలేదు నందున వారిని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్ రొక్కెడ సంజీవ్ మునీర్ గుల్లె రాజేశ్వర్ తుపాకుల శ్రీనివాస్ గౌడ్ లున సాయన్న దొబ్బల మహేష్ పాల్గొన్నారు



## యాదాద్రి సన్నిధిలో ఎమ్మెల్యే కృష్ణారావు మనవడికి అన్నప్రాసన కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మనవడు అన్నప్రాసన సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్న తర్వాత వేద పండితులు వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాధవరం కృష్ణారావు దంపతులు, కుమారుడు సందీప్ రావు దంపతులు, తులసిరావు దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నర్సింగ్ విద్యార్థులు వృత్తిలోకి అధికారికంగా ప్రవేశించడానికి సూచిక దీపాల వెలిగింపు



ప్రొద్దుటూరు మే 08:- నర్సింగ్ విద్యార్థులు వృత్తిలోకి అధికారికంగా ప్రవేశించడానికి సూచిక దీపాల వెలిగింపు వేడుక అని ప్రిన్సిపాల్ డాక్టర్ రామానుజమ్మ తెలిపారు. మండలంలోని లింగాపురం లో ఉన్న శ్రీ సాయి రాజేశ్వరి నర్సింగ్ కళాశాలలో గురువార5 నర్సింగ్ రెండవ బాచ్ విద్యార్థిని విద్యార్థులకు లాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మోని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా కరెస్పాడెంట్ వీరకల్యాణ్ రెడ్డి మరియు ఎస్సారైటీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో దీపము వెలిగించే వేడుక గణనీయమైన సాంస్కృతిక మరియు ప్రతీకాత్మత ప్రాముఖ్యతను కలిగి వుందని, నర్సింగ్ లో ఇది విద్యార్థులు వృత్తిలోకి అధికారికంగా ప్రవేశించడాన్ని సూచిస్తుందని, దీపము యొక్క జ్వాలా తరుచుగా జ్ఞానము మరియు స్వచ్ఛతకు చిహ్నంగా కనిపిస్తుందని దీపము వెలిగించడము ద్వారా చెడు పై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానం పై జ్ఞానం సాధించిన విజయాన్ని సూచిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు బాష ఔన్నత్యాన్ని దశదిశలా చాటాలి



ప్రొద్దుటూరు మే 08:- భావి భారత పౌరులు తెలుగు బాష ఔన్నత్యాన్ని దశదిశలా చాటాలని ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె. చదువుల బాబు తెలిపారు. గురువారం స్థానిక రామేశ్వరం లోని బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంత పేట మున్సిపల్ హైస్కూల్ లో జరుగుతున్న గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలుగు బాషను ప్రతి ఒక్కరూ ఆదరించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు జిరాఫీ చెస్ కోచ్ లు నాగార్జున, అరవింద్ జిరాఫీ చెస్, క్యారమ్స్, ఖోఖో నేర్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, సిబ్బంది రెహ్మాన్ ఖాన్, శారద, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన పత్తికొండ న్యాయవాదుల సంఘం సభ్యులు



పత్తికొండ మే 08:-కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కబర్దిని పత్తికొండ న్యాయవాదుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వై మధుబాబు, సీనియర్ న్యాయవాది అమరావతి సత్యనారాయణ, వై రవి ప్రకాష్, మహేష్ లతో కలిసి జిల్లా జడ్జిని కలిశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు జడ్జి కి శాలువా కప్పి పూల బొకే ను అందజేశారు.జడ్జిని కలిసిన వారిలో న్యాయవాదుల సంఘం సభ్యులు సూరజ్ నబి రవికుమార్, లక్ష్మణ స్వామి నాయుడు, నరసారావు, న్యాయవాది చంద్రశేఖర్ తదితరులు గౌరవప్రదంగా కలిశారు.

## గవర్నర్ నుండి రెడ్ క్రాస్ అవార్డ్ అందుకున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

● అత్యుత్తమ సేవలకు పురస్కారం



కర్నూలు మే 08:- రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కు పురస్కారం లభించింది. 2023 -24, 2024-25 సంవత్సరాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అత్యుత్తమ సేవలందించిన సందర్భంగా గురువారం విజయవాడ రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో గౌ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ స్టేట్ బ్రాంచ్ ప్రెసిడెంట్ అబ్దుల్ నజీర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెడ్ క్రాస్ అవార్డ్ అందుకున్నారు.రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా లో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. గడిచిన ఏడాది కాలంగా రెడ్ క్రాస్ ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఆర్గాన్ డొనేషన్స్, మెడికల్ క్యాంపులు పల్స్ పోలియో, లెప్రసీ, ఎయిడ్స్ అవేర్నెస్ ర్యాలీల కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ను అభినందించారు.

## హెలికాప్టర్ ప్రమాదంలో అనంతపురం ఎంపీ సోదరి మృతి



ఉరవకొండ మే 08:- ఉత్తర కాశీలో అడవుల్లో కూలిన గంగోత్రి వెళుతున్న పర్యాటకుల ప్రైవేట్ హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. అందులో పయనిస్తున్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి(48) మృతి చెందారు.ఉత్తరకాశి జిల్లాలోని గంగానాని సమీపంలో ఈ హెలికాప్టర్ ప్రమాదం జరిగింది.ఆరుగురి మృతిచెందగా ఒకరికి తీవ్ర గాయాలపాలయ్యారు. గాయాలతో బయటపడిన అంబికా లక్ష్మీ నారాయణ బావ భాస్కర్ (51)గాయపడిన భాస్కర్ ను ఎయిమ్స్ రిషికేష్ కు తరలించారు..విషయం తెలుసుకొన్న ఎం.పీ అంబికా లక్ష్మి నారాయణ రిషికేష్ బయలుదేరారు.

# కనీస వేతనం 26 వేలు చెల్లించాలని మే 20 సమ్మె



రామాపురం మే 08: కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ మే 20 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు, రైతుసంఘం ఉపాధ్యక్షులు కె. నాగబసిరెడ్డి లు కార్మికుల తో కలసి సమ్మె బుక్ లెట్స్ విడుదల చేసి లేబర్ కోడ్స్ ప్రమాదాన్ని ప్రచారం చేసి కార్మికలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చి కార్పొరేట్ వ్యవసాయం వృద్ధి చేసి రైతులను నట్టేట ముంచేలా తెచ్చే చట్టాలను తిప్పి కొట్టాలన్నారు స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, విద్యుత్ రంగాల వారు పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు చిట్టెమ్మ, లక్ష్మి ప్రసన్న, ఎలక్ట్రిసిటీ వర్కర్స్ విశ్వనాథ్, రమణ, ప్రసాదమ్మ, 108 యూనియన్ నాయకులు శ్రీకాంత్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 3,45,000 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించాలి

● తుంగభద్ర సమాంతర కాలువ నిర్మించాలి ● గుంతకల్లు వద్ద ఒక రిజర్వాయర్, పెరవలి వద్ద మరో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలి ● 404,405 జీవోలు రద్దు చేయాలి ● రైతు సమస్యలపై సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ



ఉరవకొండ మే 08:- ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3,45,000 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించి,.తుంగభద్ర సమాంతర కాల్వను వెంటనే నిర్మించి అలాగే పలు రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం దాని అనుబంధ సంస్థ నాయకులు నెట్టెం మధుసూదన్ నాయుడు తదితరులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఉపాధ్యక్షులు నెట్టెం మధుసూదన్ నాయుడు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు కాలువను మల్యాల నుండి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కుల వెడల్పుకు జీడిపల్లి నుండి చిత్తూరు జిల్లా వరకు కాలువ లైనింగ్ పనులు చేయడానికి జీవో నెంబర్ 404 405 లను జారీ చేశారన్నారు. ఈ ఉత్తర్వులతో ఉమ్మడి జిల్లాకు నష్టం జరుగుతుందని రైతు సంఘాలు ప్రజా సంఘాలు ఆందోళనలువ్యక్తం చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలను కుదించి రెండు జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు మాల్యాలనుండి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కుల కాలువ వెడల్పు పనులు జీడిపల్లి నుండి క్రిందకు మెయిన్ కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపాలన్నారు. మాల్యాలనుండి జీడిపల్లి వరకు హంద్రీనీవా మెయిన్ కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు జీడిపల్లి నుండి క్రిందకు ఆరువేల క్యూసెక్కులు మడకశిర బ్రాంచ్ కెనాల్ కు 1000 క్యూసెక్కులకు కాలువలు వెడల్పు చేయాలి. హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన విధంగా రాయలసీమలో పిల్ల కాలవల ద్వారా ఆరు లక్షల ఎకరాలకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో 345,000 ఎకరాలకు కొత్త ఆయకట్టుకు నీరు అందించాలి. రాయలసీమలో పక్కనే ఉన్న కృష్ణానది ఉండగా గోదావరి జలాలు కరువు కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాజెక్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 వేల కోట్ల ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికన రాయలసీమ ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 ఎన్డీఏ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో 65 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు వారందరికీ నష్టపరిహారం చెల్లించాలి ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు నష్టపరిహారం చెల్లించే నిబంధనలను సడలించి ఆత్మహత్య చేసుకున్న రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలి. హెచ్.ఎల్.సి కాలువకు గుంతకల్లు వద్ద ఒక రిజర్వాయర్ పెరవలి వద్ద ఒక రిజర్వాయర్ నిర్మించాలి. తుంగభద్ర సమాంతర కాలువ నిర్మించాలి. ఖరీఫ్లో 90% సబ్సిడీతో వేరుశనగ ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వాలి విత్తన ఏజెన్సీలకు బకాయి ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి. రైతుల బంగారు పంట రుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రూ 600 /లు వేతనం పనిముట్లు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలి. నూతన కౌలు చట్టం చేసి రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలి. రాగులపాడు లిఫ్ట్ వద్ద నేరుగా చెరువులకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి కి రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నెట్యం మధుసూదన్ నాయుడు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు రైతు సంఘం నాయకులు మురళి సీనప్ప వెంకటేశులు సుంకన్న రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఒక్క రోజుకు రూ 200లు వారం గైర్హాజరీకి రూ 1000లు వసూళ్లా

● ఐటిఐ విద్యార్థులతో డబ్బులు వసూలు చేస్తున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి



అనంతపురం మే 08: అనంతపురం నగరంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులతో కళాశాలకు రాకపోతే విద్యార్థులు నుంచి డబ్బులు వసూలు చేస్తున్న దాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఐటిఐ కళాశాల వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఉమా మహేష్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో ఒక్క రోజు అప్సెంట్ అయితే 200 చొప్పున వారం రోజులు అప్సెంట్ అయితే రూ 1000లు చొప్పున వసూలు చేస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, విద్యార్థులకు మాయమాటలు చెప్పి మీకు హాజరు శాతం100% కి 100% వచ్చేలా చేస్తాం ఒక్కరోజు అప్సెంట్ అయితే 200 కట్టండి వారం రోజులు అప్సెంట్ ఐతే వేయి రూపాయలు ఇవ్వండి అనే విధంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తుంది.. ఐటిఐ కళాశాలలో ఫ్యాన్లు లేకపోయినా లైట్లు పనిచేయకపోయినా వాటికి విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేయడం దారుణమని మండిపడ్డారు. విద్యార్థులకు విద్య చెప్పాల్సినటువంటి ఉపాధ్యాయులే విద్యార్థుల నుండి డబ్బులు వసూల్ చేస్తూ విద్యార్థులకు తరగతులు చెప్పకుండా మాకు ఇష్టం వచ్చినప్పుడే తరగతులు చెప్తాం మీకు ఇష్టముంటే రండి లేకుంటే లేదు అనే విధంగా వ్యవహ రిస్తున్నారు.విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులతో మత్తు పానీయాలు తెప్పించుకొని కళాశాలలోనే త్రాగుతూ విద్యార్థులకు తరగతులు చెప్పకుండా విద్యార్థులకు మాయ మాటలు చెపూతూ ఒక వారానికి కాను ఒకటి లేదా రెండు తరగతులు మాత్రమే చెబుతూ తరగతులు విద్యార్థులను మోసం చేస్తున్నారు కాబట్టి తక్షణమే ప్రిన్సిపాల్ గారు ఎవరైతే డబ్బులు వసూలు చేశారో ఆ ఉపాధ్యాయుల పైన చర్యలు తీసుకోనీ ఉపాధ్యాయులును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి నాని నగర సహాయ కార్యదర్శి సమీర్ సాయి ప్రవీణ్ బాబు జాన్ ప్రశాంత్ సుపియన్ కళాశాల విద్యార్థులు జగన్ కిరణ్ ప్రేమ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావం



**ప్రొద్దుటూరు మే 08:-** ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక పొట్టిపాడు సర్కిల్ నందలి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద జాతీయ పతాకాలతో, ఆపరేషన్ సింధూర్ ప్రకటనాపత్రాలతో జైహింద్, వందేమాతరం, భారత్ మాతాకి జై అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులు కేవలం పురుషులను మాత్రమే పొట్టన పెట్టుకున్న దుర్ఘటనలో అనేకమంది భారత స్త్రీలు తమ నుదుటన తిలకాన్ని కోల్పోయి వితంతువులుగా మిగిలిపోయిన దారుణానికి ప్రతీకారంగా మన భారతసైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో మన దేశ శక్తిసామర్థ్యాలు, మన సైన్యం యొక్క శౌర్యపరాక్రమాల్ని ప్రపంచానికి చాటిచెపుతూ ఉగ్రవాదానికి ఊతమిస్తూ గీత దాటిన పాకిస్థాన్ పొగరు అణచి వేస్తూ ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తూ, ఉగ్రవాదులను మట్టుబెడుతుండడం, మరణించిన భారతపౌరులకు అసలైన నివాళిగా మన భారత సైన్యానికి దేశం మొత్తం అండగా నిలబడుతుందని, ఇటువంటి సందర్భంలో దేశంకోసం-ధర్మం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జాతి సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కదలి రావాలని పిలుపునిచ్చారు. నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), గంగుల కృష్ణచైతన్యరెడ్డి, ప్రైవేట్ విద్యుత్ కార్మికసంఘం జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి ఎక్కలూరు ఆంజనేయులు, గౌస్ మొహిద్దీన్, యన్.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## 20 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి



**కడప టౌన్ మే 08:-** చింతకొమ్మదిన్నె మండలం ఇందిరా నగర్ కార్పొరేషన్ పరిదిలో 20 లక్షలతో సీసీ రోడ్లు కు కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఇందిరా నగర్ అభివృద్ధి గాలికి వదిలేసింది ఇక్కడ అందరూ కొత్తవారు ఓట్లు రావు అని వారికీ అనుకూలంగా ఉన్న వారికే పనులు చేశారన్నారు.మేము ఆలా కాకుండా ఒక ప్రణాళిక రూపొందించి ఇందిరా నగర్ ను అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇక్కడే కాకుండా ఇందిరా నగర్ లో మరో అయిదు చోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజి, మంచి నీటి పైపు లైన్ పనులు త్వరలో మొదలు పెడతామని తెలిపారు.తధనంతరం ఇందిరా నగర ప్రజల సమస్యలు తెలుసుకోని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపి కానివి త్వరగా పని చేసి వారికీ పరిష్కారం చూపించాలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## అందరిదీ ఒకే గొంతుక,ఎఫ్.సి. ఆర్.ఏను పునరుద్ధించాలి: సేవ్ ఆర్డిటి

**బొమ్మనహల్ మే 08:-** అమ్మలాంటి ఆర్డిటి సంస్థను పరిరక్షించుకోవడానికి,అందరిదీ ఒకే గొంతుకతో,సేవ్ ఆర్డిటి నినాదంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని,భారతీయ అంబేద్కర్ సేన జిల్లా యువ నాయకుడు,కేసి పవన్ కుమార్,మరియు మహర్షి వాల్మీకి బోయ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దివాకర్,అన్నారు, గురువారం బొమ్మనహల్ మండల కేంద్రంలోని,ఉలికేరి నాగార్జున, ఫోటో కుమార్,అధ్యక్షతన,స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు గురువారం నిర్వహించిన,ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ, (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) కేంద్ర ప్రభుత్వం పునరుదించాలన్న డిమాండ్ తో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు,ఈ సందర్భంగా వాల్మీకి దివాకర్ మాట్లాడుతూ,మన జిల్లా సత్యసాయి,జిల్లాలో ఆర్డిటి సంస్థ చేసిన,సామాజిక సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి, అన్నారు,జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎందరో మహానుభావులు ఎన్నో రకాలుగా పోరాడారని,ప్రజల జీవన ప్రమాణాలు పెంపు పేదల అభ్యున్నతికి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించిన ఆర్డిటి సంస్థ ఎనలేని కృషి చేస్తూనే ఉందన్నారు,జిల్లాలో నిరుపేదలకు దాదాపుగా 30 వేల పైగా ఇల్లు కట్టించి ఇచ్చిందన్నారు, లక్షలాది మందికి ఉచిత వైద్యం, విద్య,అందిస్తోందని కరోనా విపత్కర సమయంలో ఆర్డిటి సంస్థ అందించిన సేవలు,అజరామరం అన్నారు,పేద ప్రజలు విన్సెంట్ ఫెర్రర్ ను దేవుడలా కొలుస్తున్నారని అలాంటి ఆర్డిటి సంస్థ సేవలు కొనసాగించడానికి ఆటంకంగా మారిన,ఎఫ్.పి.ఆర్.ఏ ను,వెంటనే పునరుద్ధించాలన్నారు, ఈ కార్యక్రమంలో మహర్షి వాల్మీకి బోయ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దివాకర్,అంబేద్కర్ సేన నాయకులు,ఉలికేరి నాగార్జున భారతీయ అంబేద్కర్ సేన జిల్లా యువ నాయకుడు,కేసి పవన్ కుమార్,ఐ టిడిపి మండల కన్వీనర్,ఫోటో కుమార్,బహుజన నాయకులు కందేపల్లి,రామంజి, గోనెహాళ్ రమేష్,సింగేపల్లి,సురేష్, విజయ్, నరసింహ,సాగర్,ఆది, భరత్,హరి,రాజు,తదితరులు పాల్గొన్నారు,



## పాకిస్థాన్ ఉగ్రదాడికి ధీటైన జవాబు చెప్పిన భారత్

**● జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్**



**వేంపల్లి మే 08:-** "పాకిస్థాన్ ఉగ్రదాడికి భారత్ ధీటైన జవాబు చెప్పింది" అని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు.గురువారం ఆయన పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...భారత దేశ సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నించి పెహల్గాంలో 26 మంది సామాన్యులను బలిగొంటూ చేసిన ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ చూశారని చెప్పారు.ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ భారత దేశం ఎదురు చూసిందని చెప్పారు.చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆపరేషన్ సింధూర్ ఆగకూగదని తమ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్య పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారని అన్నారు.ఉగ్రవా దంపై పోరాటంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి ఐక్యతను చాటి చెప్పాలని కోరారు.దేశం పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా పరిగణిం చాలని కోరారు.పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి సరైన సమాధానం చెప్పిందని హర్షం వ్యక్తంచేశారు.


## చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సంచలన తీర్పు

**● హత్య కేసులో నిందితులు 11 మందికి జీవిత ఖైదు**



**పత్తికొండ మే 08:-** 2017లో జరిగిన చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సంచలన తీర్పు వేలువరించారు. గురువారం కర్నూలు జిల్లా కోర్టులో నారాయణరెడ్డి హత్య కేసులో నిందితులు 11 మందికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది తీర్పు వేలువరించారుకృష్ణగిరి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ పెన్సిల్ 46/2017, అండర్ సెక్షన్ 147,148,302,109 ఐపిసి 3%డ%5 ఈఎస్ యాక్ట్ సెక్షన్ నెంబర్ 18/2019, పిఆర్సి. 9/18,చెరుకులపాడు నారాయణ రెడ్డి %డ% బోయ సాంబ శివుడు డబల్ మర్డర్ కేసులో కర్నూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్టు కు 8 వ తేది 16.మంది ముద్దాయిలు కోర్టుకు హాజరు మరిచారు.ఏ1) రామాంజనేయులుఏ2) బోయ రామనాయుడు ఏ3) కురువ రామకృష్ణ ఏ5) బోయ బాలుడు ఏ6) బోయ చిన్న ఏలప్ప, ఏ7) బోయ పెద్ద ఎల్లప్ప ఏ8) బోయ వెంకటరాముడు ఏ9) బోయ గంటల శ్రీను ఏ10) చాకలి నారాయణ ఏ11) రామాంజనేయులు ఏ12) రామాంజనేయులు ఏ13) పెద్ద బీషన్న ఏ16) కురువ పెదయ్య ఏ17) బోయ గిడ్డయ్యఏ18 ) బోయ గోపాల్ఏ19) చిన్న వెంకట్ లుకోర్టు కు హాజరు పరుచగాజిల్లా కోర్టు జడ్జి జడ్జిమెంట్ ప్రకటించారు బీ ఏ 1 టు ఏ 3, ఏ 5 టు ఏ 9, ఏ 11 %శీ% ఏ 13 లకు అండర్ సెక్షన్ 302 ఐపిసి క్రింద జీవిత ఖైదు మరియు అండర్ సెక్షన్148 ఐపిసి క్రింద ఒక సం జైలు శిక్ష 1000 జరిమానా విధించారు. అలాగేఏ10, ఏ16, ఏ17, ఏ18, ఏ19 లపై కేసు కొట్టివేశారు. కోట్లు తీర్పు నేపథ్యంలో జిల్లా కోర్టు వద్ద భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాయాపురం పర్యటన వివరాలు




**ఉరవకొండ మే 08:-** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మే 9వ తేదీన అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా కాల్వ వంతెన, కాల్వ వెడల్పు పనులను పనులను పరిశీలనకు వస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. 9:30 నిమిషాలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి లో 9:30 నిమిషాలకు రోడ్డు మార్గం ద్వారా చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా 10.05 నిమిషాలకు విజయవాడ ఎయిర్పోర్ట్ చేరుకుంటారు 10. 10 నిమిషాలకు ఎయిర్పోర్ట్ నుంచి సీఎం చంద్రబాబు బయలుదేరుతారు. 10.50 నిమిషాలకు సత్యసాయి జిల్లా, పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. 10. 55 నిమిషాలకు సత్యసాయి ఎయిర్పోర్ట్ నుంచి హెలికాప్టర్ ద్వారా వజ్రకరూరు మండలం ఛాయాపురానికి పయనిస్తారు.11.25 నిమిషాలకు వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు.11.25నుంచి 11.35 నిమిషాల వరకు ప్రజల నుంచి వినతల స్వీకరణ, ముఖ్య అధికారులతో మమేకం.11.35 నిమిషాలకు తెలిపాడ్ వరకు కాలినడకన సీఎం పయనం.11.40 హెచ్ఎంఎస్ చాయాపురం వద్దకు చేరుకుంటారు.11.40 నుంచి 12.10 వరకు హంద్రీనీవా కాల్వ వెడల్పు పనులను పరిశీలన చేస్తారు165.100 కిలోమీటర్ల దగ్గర వంతెన అధికారులతో సమీక్ష 12.10 నిమిషాలకు అందే కాలువ నుంచి నిష్కమి స్తారు.12.15 నిమిషాలకు ఛాయాపురం ప్రజా వేదిక చేరుకుంటారు.12.15నుంచి 12.45 వరకు ఇరిగేషన్ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహి స్తారు.1.20 నుంచి 2.50 నిమిషాల వరకు ఇప్పుడు ఛాయాపురం ప్రజలతో మమేకమవుతారు. రెండు 50 నిమిషాలకు ఛాయాపురం ప్రజా వేదిక నిష్కమిస్తారు. 2.55 హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు.3.00 గంటలకు హెలికాప్టర్ నుంచి పుట్టపర్తికి బయలుదేరుతారు.3.30 నిమిషాలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు 4.00 గంటలకు బెంగళూరుకు ప్రయాణం.4.35 నిమిషాలకు హోటల్ తాజ్ చేరుకుంటారు. ఐదు గంటల నుంచి 5:35 వరకు ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారు.5.40 నిమిషాలకు హోటల్ తాజా నుంచి నిష్క్రమిస్తారు.7.25 నిమిషాలకు హైదరాబాద్ రోడ్ నెంబర్ 65 జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారు.



## బాల్యం వివాహాలు,శిశు మరణాలపై అవగాహన

**బొమ్మనహల్ మే 08:-** మండల పరిధిలోని, ఉంతకల్లు గ్రామంలో,స్థానిక అరోగ్య కేంద్రంలో, వైద్యాధి కారులు,డాక్టర్ శ్రావణ్ కుమార్,మరియు డాక్టర్ శ్రీలక్ష్మి, వారి ఆదేశాలు మేరకు,ప్రజలకు పిసిపిఎన్డిటి,యాక్ట్,మరియు బాల్య వివాహాలు,టీనేజ్,ప్రెగ్నెన్సీలు, మరియు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,వడదెబ్బ మరియు పోషకాహారంమొదలగు అంశాలపై బాల్యంలో వివాహాల వల్ల అనర్థాలు ఉదాహరణకి బాల్యంలో గర్భిణీ ఆయన అమ్మాయి,పరిపూర్ణమైన సామాజిక స్పృహ మానసిక పరిస్థితి అవగాహన లోపం వల్ల కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవ్వడానికి ఆస్కారం ఉందని, మరియు తల్లి బిడ్డ మరణాలు మాతృ మరణాలు,శిశు మరణాలు, సంభవించే అవకాశం నిండుగా ఉందని,వాటిని నివారించడానికి ప్రజలలో చైతన్యం రావాలని అవగాహన కార్యక్రమం చెప్పడం జరిగిందని,హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి,తెలిపారు,ఈ కార్యక్రమంలో,పీహెచ్ఎన్, చిలకమ్మ,ఏఎన్ఎం,మెహర్ ఉనీసా, మహిళా పోలీస్ నవ్య మానస, ఆశా వర్కర్లు లక్ష్మీ వన్నూరమ్మ శాంతి,మరియు కిషోర్ బాలికలు,చిన్నపిల్లలు, తల్లిదండ్రులు,గర్భిణీ స్త్రీలు,పాల్గొనడం జరిగింది,

## చాగలేరు బ్రహ్మయ్యను పరామర్శించిన జోగిరెడ్డి



**వేముల మే 08:-** తెలుగుదేశం పార్టీ వేముల మండల శాఖ అధ్యక్షుడు చిట్టిబోయిన బ్రహ్మయ్యను టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సోదరుడు తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి గురువారం ఉదయం పరామర్శించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు బ్రహ్మయ్య గత కొన్ని రోజుల క్రితం కాలికి గాయంతో వేలూరు హాస్పిటల్ నందు చికిత్స చేయించుకొని తన స్వగ్రామమైన చాగలేరు లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న జోగిరెడ్డి గురువారం చాగలేరులోని ఆయన నివాసానికి వచ్చి బ్రహ్మయను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితినీ గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్రహ్మయ్య త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ బొగ్గుల భాస్కర్ రెడ్డి మరియు స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఇన్ఫాన్ జీసస్ (అభయగిరి ) చిల్డ్రన్స్ హెూమ్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి

**కర్నూలు మే 08:-** గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి , గురువారం నాడు కర్నూలు మిలటరీ కాలనీ లోగల ఇన్ఫాన్ జీసస్ చిల్డ్రన్ హెూమ్ ను తనిఖీ చేశారు. ఆశ్రమంలోనీ నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని రికార్డులును అలాగే పరిశుభ్రతను పరిశీలించారు. వారికీ అందుతున్న ఆహార, వైద్య సదుపాయల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికీ ఏమైనా సమస్యలు వస్తే 15100టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.



శుక్రవారం,
09 మే 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మంగంపేట మాజీ సర్పంచ్ కామ్రేడ్

**• చౌడవరం శంకరయ్య ప్రథమ వర్ధంతి సభకు ఆత్మీయులు హాజరుకావాలని ఆహ్వాన్నం తెలుపుతున్న.. కుటుంబ సభ్యులు**



**ఓబులవారిపల్లి మే 08:-** ఓబులవారిపల్లి మండలం మంగంపేట సీనియర్ నాయకులు రాజకీయవేత్త కమ్యూనిస్టు నాయకుడు మాజీ సర్పంచ్ కామ్రేడ్ చౌడవరం శంకరయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా మంగంపేట గ్రామంలో శంకరయ్య సమాధి వద్ద నివాళులర్పించి ఘనంగా ఆయన ఆత్మీయులకు ఆహ్వానం పలుకుతున్నామని పేరుపేరునా నాయకులు కామ్రేడ్ నాయకులు సిపిఐ నాయకులు పార్టీలు కచ్చితంగా పెద్దలు హాజరై ఈ వర్ధంతి విజయవంతం చేయాలని కుటుంబ సభ్యులు ఆయన కుమారుడు కిరణ్ కుమారులు తెలిపారు అందరూ ఆహ్వానితులేనన్నారు

# సీఎం చంద్రబాబు సెక్యూరిటీ విషయంలో పటిష్ట చర్యలకు డిజిపి ఆదేశం




**ఉరవకొండ మే 08:-** అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురంలో మే 8వ తేదీన ముఖ్యమంత్రి హెచ్ఎంఎస్ఎస్ కాల్వ ఆధునీకరణ పనులను పరిశీలనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన భద్రత విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర డిజిపి ఎస్పీ కు ఆదేశాలు ఇచ్చారు.ఆపరేషన్ సిందూర్‌తో రాష్ట్రంలో భద్రతపై డీజీపీ ఇప్పటికే సమీక్షించారు.ప్రజలు, సంస్థల రక్షణ, వీఐపీల భద్రతపై డీజీపీ ఉన్నతస్థాయి అధికారులతో డిజిపి సమీక్షించారు.సీఎం చంద్రబాబు సెక్యూరిటీ విషయంలో పటిష్ట చర్యలకు డీజీపీ ఆదేశాలు ఇచ్చారు - జిల్లాల పర్యటనల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు మంజూరు చేశారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని డీజీపీ ఆదేశించారు. జన సమూహంలోకి సీఎం వెళ్తున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టిపెట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు.

# బోర్లలో అడుగంటుతున్న జలం - ట్యాంకర్‌లతో తాగునీరు సరఫరా

**• సమస్య పరిష్కారానికి చర్యలు**

**• సర్పంచ్ చొరవతో కాలనీ వాసులు హర్షం**

**వేంపల్లె మే 08:-** తాగునీటి కోసం మహిళలు ధర్నా చేసిన విషయంపై సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు స్పందించి ఆ ప్రాంతంలో గురువారం ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయించారు. వేసవి కాలం కావడంతో బోర్లలో నీరు అడుగంటి పోయి రాజీవ్ నగర్ కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. దీంతో ఆ ప్రాంత మహిళలు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ ఆ ప్రాంతంలో తాత్కాలికంగా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే సమస్య పరిష్కారానికి బోర్ లలో మరికొన్ని పైపులను దింపి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. సర్పంచ్ చొరవ పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని,పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.




# ఆలయ పరిసరాల్లో దుకాణాలు రోడ్లపై పెట్టకుండా చర్యలు చేపట్టండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి మే 08:-** తాతయ్యః గుంట గంగమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై దుకాణాలు పెట్టకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. జాతర నేపథ్యంలో ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ గురువారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆలయానికి భక్తులు వచ్చి, వెళ్ళే మార్గాల్లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో రోడ్లపై దుకాణాలు పెట్టడంతో ఇబ్బందులు వస్తున్నాయని, అలా రోడ్లపైకి రాకుండా లైన్లు వేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను, ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఈ నెల 12,13,14 తేదీల్లో భక్తులు ఎక్కువగా వస్తారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇందులో 24 గంటలు అన్ని శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచామని, మరుగు దొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని అన్నారు. భక్తులు ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనానికి వచ్చి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. వృద్ధులు, పిల్లలు, వికలాంగులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, తులసి కుమార్, ఆలయ ఈవో జయకుమార్, డీసీపీ మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ.లు శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయండి: స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య




**తిరుపతి మే 08:-** స్మార్ట్ సిటీ నిధులతో నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గడువు లోపు నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న స్విమ్మింగ్ పూల్,, సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డిజైన్ స్టూడియో, గ్లో గార్డెన్, గరుడ వారధి తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులతో గురువారం ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ తో కలసి మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో ఏర్పాటు చేస్తున్న గ్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్ పనుల్లో ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ లో అన్ని విభాగాలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ ప్రకారం గదులు కేటాయించాలని అన్నారు. మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పనులు కూడా ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈఈ రవి, డి.ఈ.లు రాజు, మహేష్, మధు, ఏఓ రాజశేఖర్, సిఎఫ్ఓ మల్లిఖార్జున, వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావం

**కడప మే 08:-** పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులు కేవలం పురుషులను మాత్రమే పొట్టన పెట్టుకున్న దుర్ఘటనలో అనేకమంది భారత స్త్రీలు తమ నుదుటన తిలకాన్ని కోల్పోయి వితంతువులుగా మిగిలిపోయిన దారుణానికి ప్రతీకారంగా మన భారతసైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో మన దేశ శక్తిసామర్థ్యాలు, మన సైన్యం యొక్క శౌర్యపరాక్రమాల్ని ప్రపంచానికి చాటిచెపుతూ ఉగ్రవాదానికి ఊతమిస్తూ గీత దాటిన పాకిస్థాన్ పొగరు అణచి వేస్తూ ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తూ, ఉగ్రవాదులను మట్టుబెడుతుండడం, మరణించిన భారతపౌరులకు అసలైన నివాళిగా మన భారత సైన్యానికి దేశం మొత్తం అండగా నిలబడుతుందని, ఇటువంటి సందర్భంలో దేశంకోసం-ధర్మం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జాతి సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కదలి రావాలని పట్టణ నందమూరి యువసేవాసమితిబి ఆధ్వర్యంలో పిలుపునిస్తూ మన భారత సైనికదళానికి సంఘీభావం తెలుపుతూ స్థానిక పొట్టిపాడు కూడలి నందలి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద జాతీయపతాకాలతో, ఆపరేషన్ సింధూర్ ప్రకటనాపత్రాలతో జైహింద్ వందేమాతరం భారత్ మాతాకి జై అంటూ నినదించిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్ తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), గంగుల కృష్ణచైతన్యరెడ్డి, ప్రైవేట్ విద్యుత్ కార్మికసంఘం జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి ఎక్కలూరు ఆంజనేయులు, గౌస్ మొహిద్దీన్, యన్.సుబ్బరాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.



# నీటిపారుదల రంగం పటిష్టతపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



**వనపర్తి: మే 08:**1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్ల ఏర్పాటు, చెరువులు, చెక్ డ్యాములు, కెనాల్లా మరమ్మత్తుల పై దృష్టి సారించాలని సూచననీటిపారుదల శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే మేఘరెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరిచేందుకు రూ. 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారుగురువారం వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటుచేసే రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్టులతో పాటు అనేక మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 1323 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశామని ఇందుకు సంబంధించిన నివేదికలను పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు గొల్లపల్లి రిజర్వాయర్ బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్‌కే ఎల్ ఐ , డి 5, డి 8 కాలువల పటిష్టత, విస్తరణ, స్ట్రక్చర్ల ఏర్పాటు,డిస్ట్రిబ్యూటరీ సిస్టం, బుద్ధారం కుడి, ఎడమ కాలువల పటిష్టత, గణపురం బ్రాంచ్ కెనాల్, కర్నే తండా లిఫ్ట్, కాశింనగర్ లిఫ్ట్‌సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులు కుంటలు చెక్ డ్యాముల నిర్మాణాలు మరమ్మత్తులను వెంటనే చెప్పటాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారుకార్యక్రమంలో నీటిపారుదల శాఖ సి ఈ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, డిసి ఈ వెంకట్ రెడ్డి, ఈ ఈ లు కేశవరావు, జగన్మోహన్ రెడ్డి, డి ఈ లు నరేందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, వెంకటరమణదేవి, రాజ్ కుమార్ కిరణ్ కుమార్ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యమ పాశంల కాటేసి ప్రాణాలు తీస్తున్న ఇసుక లారీలు





**కాటారం : మే 08:** మండల కేంద్రంలో గురు వారం జరిగిన రోడ్డు ప్రమాదం లో తుల్సె గారి రాజలింగం అని వ్యక్తిని దారుణంగా ఢీ కోట్టిన ఇసుక లారీ ఓవర్టేక్ చేయడానికి వేగంగా వెళ్లిన లారీ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం వల్ల వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కాటారంలో ఇసుక లారీలతో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న వైనం ఆగని ఇసుక దందా అతివేగమే ప్రమాదాలకి కారణం అవుతుంది. అధికారులు పట్టించుకోకపోవడమే దీని అంతటికి కారణం కాటారం మండలం జాతీయ రహదారి వెంబడి వెహికల్ స్పీడ్ డిటెక్షన్ కెమెరాలు పెట్టి అతివేగంగా వెళుతున్న వెహికల్స్ కి వెంట వెంటనే భారీ మొత్తంలో ఫైన్ వేయడం వల్ల నైనా ఇలాంటి ప్రమాదాలని అదుపులో ఉంటాయని అంటున్న ప్రజలు.

# తెలుగును కచ్చితంగా అమలు చేయాలి

**• తెలుగు ప్రాధాన్యత పెంచాలి • తెలుగు భాష చైతన్య సమితి...**

**హైదరాబాద్: మే 08:** రాష్ట్రంలో తెలుగు ప్రాధాన్యతను పెంచి రాష్ట్రంలోని సిబిఎస్ వంటి ఇతర అన్ని బోర్డులలో తెలుగును కచ్చితంగా అమలు చేయాలని తెలుగు భాష చైతన్య సమితి డిమాండ్ చేసింది. ప్రాథమిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులను నియమించి డిగ్రీ వరకు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ ప్రథమ భాషగా బోధించాలని కోరింది. గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో తెలుగు భాషకు పట్టాభిషేకం పేరుతో తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం, రచయిత నందిని సిద్ధారెడ్డి, ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, ప్రొఫెసర్ కాసిం హాజరై మాట్లాడారు. సజీవంగా జీవిస్తున్న భాషకు విఘాతం కలిగిస్తే చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. అవసరం కోసం ఏ భాష నేర్చుకున్న తెలుగు మరవకూడదని సూచించారు. ప్రస్తుతం తెలుగు భాష ప్రమాదంలో ఉందని అందరం ఒక్కతాటిపై నిలబడి తెలుగు భాష కోసం పని చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ విషయంలో రాజకీయ నాయకులు వారి వారి పార్టీ మేనిఫెస్టోలో తెలుగు ప్రధాన అంశంగా ఉండాలని సూచించారు. అలానే రాష్ట్రంలోని అన్ని మేనేజ్మెంట్ లోని జూనియర్ డిగ్రీ కళాశాలలో కచ్చితంగా తెలుగు అధ్యాపకులు తెలుగు సెక్షన్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే అన్ని పరీక్షల్లో తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరీక్షలు రాసే విద్యార్థులకు గ్రేస్ మార్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బడే సాబ్, రామకృష్ణ, చంద్రమౌళి, డాక్టర్ జయప్రకాష్, మల్లయ్య, నాలేశ్వరం శంకరం,బాలా చారి, జయ రాములు, మల్లికార్జున్, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి...

- 60 మందికి 15.63 లక్షలు మంజూరు
- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**మానకొండూర్,మే 08:** పేదల ఆరోగ్యంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వపరంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్తుల్లోనే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ మందులు అందుబాటులో ఉంచుతోందన్నారు. అలాగే వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తుండగా, మరో వైపు వివిధ ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. నిరుపేదలకు ఆ సాయం వారికి ఎంతగానో మేలు చేస్తుందన్నారు.ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. 14వ విడత కింద మానకొండూర్ మండలానికి చెందిన 60 మందికి 15లక్షల 63వేల 500 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ ప్రీతి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర శ్రీకాంత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, ఎన్.బాబురావు, మాతంగి సహదేవ్, మహేందర్, కోండ్ర సురేష్, ఎం ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, అంజయ్య, అలువాల కుమార్, పోతుగంటి శ్రీనివాస్, తొర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను అందజేత

- కానిస్టేబుల్ లాల్ సింగ్‌ను అభినందించిన ఎస్ఐ శ్రావణ్ కుమార్



**చిట్యాల, మే 08:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. ఈ మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను కనుగొన్నాడు. కాగా మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భూపాలపల్లికి చెందిన మేడిపల్లి కుమార్, చిట్యాల మండల కేంద్రానికి చెందిన అవినాష్, గుండా తిరుపతి, నేరేడుపల్లి గ్రామానికి చెందిన తుపాకుల రాజేందర్ లను చిట్యాల పోలీస్ స్టేషన్ కు పిలిపించుకొని ఎస్ఐ శ్రావణ్ కుమార్, ట్రైన్ ఎస్ఐ హేమతో కలిసి వారి మొబైల్ ఫోన్లను వారికి అప్పగించారు. ఈ సందర్భంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను కనుగొన్న కానిస్టేబుల్ లాల్ సింగ్ ను ఎస్ఐ శ్రావణ్ కుమార్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూవేసవికాలం సెలవులో నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లకుండా చూడాలని, మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని, మొబైల్ ఫోన్లు ఇచ్చే సమయంలో చైల్డ్ లాక్ ఆన్ చేసి ఇవ్వాలని, ఆన్లైన్ గేమ్స్ డౌన్లోడ్ చేయొద్దని, పిల్లల్ని తమ వ్యక్తిగత ఫొటోస్ సోషల్ మీడియాలో పెట్టకుండా చూసుకోవాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్స్ కి దూరంగా ఉండాలని ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.

# దళిత రత్న అవార్డును అందుకున్న ములుగు జిల్లా గణపాక సుధాకర్



**ములుగు జిల్లా, మే 08:** బుధవారం హైదరాబాద్ నందు గల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగరి ప్రీతం చేతుల మీదుగా దళిత రత్న అవార్డును ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు దళిత బిడ్డ గణపాక సుధాకర్ అందుకున్నారు తెలంగాణ ప్రజా చైతన్య సమితి అనే సంఘాన్ని ఏర్పాటు చేసి దళితుల హక్కుల కోసం పోరాడిన మహా వ్యక్తి సుధాకర్ ని అలాగే దళితుల కోసం సమాన విద్యను మరియు ఉచిత వైద్యాన్ని అందించాలని కోరుతూ ఒక ఉద్యమాన్నే నడిపారు దళితుల కోసం చేసిన ప్రత్యేక సేవలే వారికి అవార్డు దక్కేలా చేశాయని అన్నారు అలాగే సామాజిక ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు మరియు పెన్నులు అందించారు అలాగే అటవీ ప్రాంతంలో నివసిస్తున్న పేదలకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు అలాగే పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలు నాటడం లాంటి మహోన్నత కార్యక్రమాలు చేశారు వారి సేవలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి దళిత రత్న అవార్డును బహుకరించింది ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపాక సుధాకర్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ దళితరత్న అవార్డును అందించిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నగరగరి ప్రీతం కి మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ కి అలాగే నాకు ఈ పురస్కారం రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి వైద్య మరియు ఆరోగ్య శాఖా మాత్యులు దామోదర రాజనరసింహ గారికి పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి సీతక్క గారికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారికి అలాగే నన్ను అడుగడుగున ప్రోత్సహించిన నా మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పురస్కారం లభించడం నాకు మరింత బాధ్యత పెరిగిందని నా దళిత సోదరుల కోసం వారి హక్కుల కోసం వారి చైతన్యం కోసం వారి శ్రేయస్సు కోసం పోరాటాలు చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు




# 'ఐరా" చిల్డ్రన్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

- హనుమకొండలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటైన ఐరా చిల్డ్రన్ హాస్పిటల్

**హనుమకొండ, మే 08:**హనుమకొండలో గురువారం ఐరా పిల్లల హాస్పిటల్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ' ఐరా" చిల్డ్రన్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందరికి అందుబాటులో పిల్లల హాస్పిటల్ ఉండటం గర్వకారణమని, ఈ హాస్పిటల్ లో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయని అన్నారు. బాలసముద్రం లోని ఏకాశీల పార్క్ పక్కన గల ఐరా హాస్పిటల్ లో అనుభవం గల డాక్టర్స్ ఉన్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రారంభ ంలో హనుమకొండ జిల్లా వైద్యధికారి డాక్టర్ అప్పయ్య, హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఏ. నవీన్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ డి.సాయిచందర్, డాక్టర్ ఎం.రాజా, డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ అరుణ్, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ అరవింద్, డాక్టర్ రమేశ్, హాస్పటల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూర్ బస్ డిపో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంలో పాల్గొనండి

- మీ అమూల్యమైన సలహాలు సూచనలు డిఎంకు అందజేయండి






**తోరూర్ ప్రతినిధి, మే 08:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టీజీఎస్ఆర్టిసి బస్ డిపోలో బ్రదర్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నేడు ఏర్పాటు చేశారు. ఈ డిపో పరిసర ప్రాంతాల్లోని ప్రజలు మీ అమూల్యమైన సలహాలు సూచనలు టీజేఎస్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ పద్మావతికి తెలియజేయండి. ఉదయం 11 గంటల నుండి పగలు12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తొర్రూర్ డిపో మేనేజర్ వి. పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి, బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరు. అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీ యొక్క విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు. మీరు చేయవలసిన ఫోన్ నెంబర్9959226053.

# రాజధాని ఏసీ బస్సు సమయపాలన పాటించండి

- ఆత్మకూరు బస్ స్టాప్‌ను తొలగించాలని కోరుతున్న ప్రయాణికులు
- సూపర్ లగ్జరీ, రాజధాని ఏసీ బస్సు కూడా తేడా ఏంటి?





**తొర్రూర్ ప్రతినిధి,మే 08:** తెలంగాణ రాజధానికి మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పి జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ నుండి ఈనెల 3 తేదీన తొర్రూరు డిపోకు ఆదాయాన్ని తీసుకొచ్చే77, లక్కీ నెంబర్ 5 బస్సును పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజధాని ఏసీ బస్సు ప్రారంభించారు. అదృష్టం ఉంటే అందరికీ కలిసి రాదని అంటారు పెద్దలు తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతికి సన్నూరు దేవాలయం పద్మావతి అమ్మవారి దీవెనలు ఉండటంతో ఏ పని ప్రారంభించిన ఘన విజయాలే సాధిస్తున్నారని పట్టణ వాసులు కూడా పేర్కొంటున్నారు. రాజధాని ఏసీ బస్సు ఉప్పల్ ఎక్స్ రోడ్ కు బయలుదేరే సమయాలను ఏర్పాటు చేసినప్పటికీ తొర్రూర్ బస్టాండ్ నుంచి బయలుదేరేటప్పుడు సమయపాలన పాటించడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా సూపర్ లగ్జరీ బస్సు రాజధాని ఏసీ బస్సుకు తేడా లేకుండా బస్సు స్టాప్ లలో ఆత్మకూరు ఉండటంతో ఉప్పల్ నుండి తొర్రూర్‌కి వచ్చే ప్రయాణికులకు అసౌకర్యం ఏర్పడుతుందని కొందరు ప్రయాణికులు మండిపడు తున్నారు. దీనికి గల కారణాలు కూడా ప్రయాణికులు తెలియపరుస్తున్నారు. ఉప్పల్ ఎక్స్ రోడ్ లో రాజధాని ఏసీ బస్సు కావడంతో ఆత్మకూరు వరకు 110 రూపాయలు వెచ్చించి ప్రయాణం వ స్తున్నా రని 370 రూపాయలు వెచ్చించి అదే బస్సులో తొర్రూర్ కుప్రయాణం చేసే ప్రయాణికులకు కొన్ని సమయాలలో సీటు లేకుండా పోతుందని ఆవేదనతో పాటు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?. సూపర్ లగ్జరీ బస్సు కు రాజధాని బస్సుకు తేడా ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. తొర్రూర్ డిఎం చొరవ తీసు కొని బస్సు చార్ట్ లో నుండి ఆత్మకూర్ స్టేజిని తొలగించాలని కొందరు ప్రయాణికులు కోరుతున్నారు.





# గుర్తురు గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి

- ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**తొర్రూరు ప్రతినిధి, మే 08:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామంలో ముదిరాజ్ కులస్తులు ఆహ్వానం మేరకు గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి జాతరలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ జాతరలో వారు ముదిరాజ్ కుల పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి గారు ప్రసంగిస్తూ పెద్దమ్మ తల్లి వంటి గ్రామ దేవతలు మన సంప్రదాయాల ప్రతీకలు. ఇవి మన పూర్వికుల ఆధ్యాత్మికతను, సమాజ ఐక్యతను చాటే సందర్భాలు. జాతరలు కేవలం ధార్మిక వేడుకలే కాకుండా, సామాజిక సౌభ్రాతృత్వానికి, కలిసికట్టుగా ఉన్నతిరాగడానికి దోహదపడే పర్వదినాలు, అని పేర్కొన్నారు. ఝాన్సి రెడ్డిని గ్రామస్తులు ఘనంగా స్వాగతించగా, ముదిరాజ్ కుల పెద్దలు వారికి తమ అభినందనలు తెలిపారు. గ్రామానికి సంబంధించి కొన్ని సమస్యలు వారి దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక ముదిరాజ్ సమాజం దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని, వారి అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఝాన్సి రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వారి కులం ప్రత్యేక గుర్తింపు పొందేలా ప్రభుత్వం తరఫున కృషి చేయాల్సిన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు పూజల్లో పాల్గొనడం గ్రామస్తుల్లో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.

# ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మే 08:** రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక మంచిర్యాల చౌరస్తా వద్ద "కేక్ కటింగ్ చేసి మజ్జిగ పంపిణీ" కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి .కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షులు , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీ కొరివి అరుణ్ కుమార్,ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ ఎన్నం రాయమల్లు.ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ జుంజుపల్లి వివేక్ , జిడి రమేష్.నగారా కాంగ్రెస్ నాయకుడు దండి రవీందర్.మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య , అస్తపురం రమేష్ గజ్జెల ఆనందరావు,కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు...

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలు

**హుజురాబాద్: మే 08:** తెలంగాణ ఉద్యమకారుడు ప్రస్తుత రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న 58 జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల మైదానంలో మొక్కలు నాటి ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, ఉపాధ్యక్షులు మేకల రాజు కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, మరియు ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్ట సాయి, బాలు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు

# పివోకె స్వాధీనంతో పాక్‌కు బుద్ధి చెప్పాలి !





ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్దిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్దిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్కు దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాంయగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ద ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్దంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్ధిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.

# పాక్‌తో సరిహద్దుల వద్ద నిఘా



## ● రాజస్థాన్ సరిహద్దు మూసివేత ● వ్యతిరేక పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ,మే8:** ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయ్యింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పుర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పుర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటలపాటు- స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచా రాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొ డుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాం తాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరే కంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాల ని పేర్కొంది. సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది. మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.




# ఇంకెన్నాళ్లు.. కౌలు రైతుల కన్నీళ్లు!

మానవ మనుగడకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా పరిగణించే మనం, ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతును మాత్రం ఆర్థికంగా ఆదుకోలేకపోతున్నాం. సమస్యలకు కారణాలు ఏవైనా బలిపశువు మాత్రం రైతే. ప్రముఖ తెలుగు దినపత్రికల కథనాల ప్రకారం గత కొన్ని నెలల్లో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. అందులోను యువ కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం గమనిస్తున్నాం. ఒక వైపు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకోవాలని సూచిస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం మరింత బాధాకరం. తగినంత వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గ్రామీణ యువత ఇలాంటి సంఘటనలు చాలా ప్రభావితం చేస్తాయి.రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం అప్పుల భారం. ప్రభుత్వ అధికారికా లెక్కలైన 77వ జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఒ)- వ్యవసాయ గృహాల పరిస్థితి అంచనా -2018- 19 ప్రకారం దేశంలోని 50.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల భారాన్ని మోస్తున్నాయి. అదే విధంగా, మన రాష్ట్రంలో 91.7 శాతం రైతు కుటుంబాలు అప్పులు బారినపడ్డాయి. ఇలా అప్పుల భారాన్ని తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందులోను కౌలు రైతులు సాధారణ రైతుల కంటే అధికంగా నష్టపోతున్నారు. దేశవ్యాప్తంగా సుమారుగా 22.804 మిలియన్ల వ్యవసాయ కుటుంబాలు అనగా మొత్తం సాగు కుటుంబాలలో 17.3% శాతం వ్యవసాయ కుటుంబాలు 13% వ్యవసాయ ప్రాంతాన్ని కౌలు రైతులు సాగుచేస్తున్నారు.తెలంగాణ వ్యవసాయ గణన-2021- 22 ప్రకారం రాష్ట్రంలో 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం భూకమతాల సంఖ్య 70.60 లక్షలు కాగా, భూమిని లీజుకు తీసుకున్న కుటుంబాల శాతం: 12.7 (2018-19). అందులో సుమారుగా 90.1 శాతం కౌలు రైతులు నేరుగా స్థిరమైన డబ్బు చెల్లించి సాగు చేయడం ద్వారా పంటలో నష్టం వస్తే అప్పుతోపాటు వడ్డీ చెల్లించలేక అప్పుల బారినపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కౌలు రైతును ఆదుకోవడం ప్రభుత్వాల నైతిక బాధ్యత. ఆర్థిక నిచ్చెనలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తి కూడా సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే దేశ శ్రేయస్సు స్థిరంగా ఉంటుంది. కౌలు రైతుల సమస్యలు అనేక సంవత్సరాల నుండి కొనసాగుతున్నా ప్రభుత్వాలు కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్నాయి. అందుకు ప్రభుత్వాలు అనేక కారణాలు చెప్తున్నా ప్రధానంగా సరైన రీతిలో భూరికార్డులు లేవని, భూయజమానులు వీలునామా ఇవ్వడంలో ముందుకు రావడం లేదని, క్షేత్రస్థాయిలో కౌలు రైతులను గుర్తించడంలో సమస్యలు ఉన్నాయని, కౌలు రైతులు స్థిరంగా ఒకే భూమిపై సాగును చేయటం లేదని వారు సాగు నిరంతరం మారుతుందని ప్రభుత్వాలు పేర్కొంటున్నాయి.



# ఆలోచించాకే రిటైర్మెంట్‌పై నిర్ణయం

## - టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ



టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీసెంట్‌గా టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంచ్ ప్రకటించి ఫ్యాన్స్‌కు షాకిచ్చాడు. సుదీర్ఘ ఫార్మాట్? నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకటించాడు. ఈ నేపథ్యంలో రోహిత్ తాజాగా ఓ యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నాడు. ఇందులో టెస్టు కెరీర్, ఫ్యూచర్ ప్లాన్స్ గురించి రోహిత్ పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నాడు. టెస్టు ఫార్మాట్ అద్భుతమైన ఆట అని రోహిత్ అన్నాడు. రెడ్ బాల్ క్రికెట్? ఆడడం తనకు ఫుల్ మజానిస్తుందని పేర్కొన్నాడు. 'టెస్టు క్రికెట్ అనేది ఛాలెంజింగ్ గేమ్. అదే అసలైన క్రికెట్. టెస్టు మ్యాచ్ గెలిచినప్పుడు వచ్చే కిక్కే వేరు. ఫుల్ మజా వస్తుంది. నా కెరీర్?లో 60-65 టెస్టులు ఆడి ఉంటా. అందులో ఎన్ని మ్యాచ్?ల్లో గెలిచానో అన్నింటినీ బాగా సెలబ్రేట్ చేసుకున్నాం' అని రోహిత్ అన్నాడు. ఈ పాడ్?కాస్ట్?లో 2023 వన్డే వరల్డ్?కప్ హార్ట్?బ్రేక్ గురించి చెప్పాడు. ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత దాదాపు 15 రోజులు ఒంటరిగా గడిపానని అన్నాడు. 'అసలు ఆ ఫైనల్ ఎలా ఓడిపోయామో అర్థం కాలేదు. నిరాశకు గురయ్యా. దీంతో విదేశాలకు వెళ్లిపోయా. 10-15 రోజులు ఎవ్వరినీ కలువలేదు. ఓటమిని తట్టుకోవడం అంత ఈజీ కాదు. ఆ వరల్డ్?కప్? కోసం ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్నాం. కానీ, అది మన చేతుల్లోంచి జారిపోయింది' అని వరల్డ్? కప్ ఓటమి గురించి చెప్పాడు. ఇదే పాడ్?కాస్ట్?లో ఫ్యూచర్ ప్లాన్? గురించి అడగ్గా హిట్?మ్యాన్ రిప్లై ఇచ్చాడు. 2023లో మిస్? అయిన టార్గెట్, 2027లో ఛేదించాలనుకుంటున్నావా? అని హోస్ట్ అడగ్గానే, రోహిత్ 'కచ్చితంగా' అంటూ జవాబిచ్చాడు. '2027 వన్డే వరల్డ్?కప్?లో ఆడాలని నా మనసులో ఉంది. 2023లో మిస్సైన ట్రోఫీ 2027లో సాధిస్తే నిజంగా బాగుంటుంది' అని రోహిత్ తన మనసులోని మాట బయటపెట్టాడు. రోహిత్ రిటైర్మెంట్?పై చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ స్పందించాడు. 'టెస్టులకు రిటైర్మెంట్ ఇవ్వాలనేది ఇప్పటికిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఫామ్ కోల్పోవడంతో గుడ్ బై చెప్పాడనే రూ మర్లు కరెక్ట్ కాదు. తొందరపడి తప్పుకోలేదు. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలని టీ20ల నుంచి వైదొలిగినట్లే, టెస్టుల నుంచి తప్పు కున్నాడు. వరల్డ్? టెస్టు ఛాంపియన్ గెలవాలని భావించాడు. కానీ, భారత్ ఫైనల్‌కు వెళ్లలేదు. ఇప్పుడు రోహిత్ టార్గెట్ వన్డే ప్రపంచకప్ 2027పైనే ఉంటుంది. అది గెలిచాక క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాలని నేనూ కోరుకుంటున్నా' అని దినేశ్ వెల్లడించారు.

# ముంబయి- పంజాబ్ మ్యాచ్ వేదికలో మార్పు

2025 ఐపీఎల్?లో మే 11న ధర్మశాల వేదికగా జరగనున్న ముంబయి ఇండియన్స్- పంజాబ్ కింగ్స్? మ్యాచ్?పై 'ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్ పడింది. దేశంలో టెన్షన్ వాతావణం నెలకొన్న నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉత్తర భారత్?లో ధర్మశాల సహా పలు ఎయిర్‌పోర్ట్?లను తాత్కాలికంగా మూసివేసింది. దీంతో ముంబయి- పంజాబ్ మ్యాచ్? వేదిక మారింది.మే 11న జరగాల్సిన ఈ మ్యాచ్?ను ఐపీఎల్ నిర్వాహకులు గుజరాత్?లోని అహ్మదాబాద్? నరేంద్రమోదీ స్టేడియానికి షిఫ్ట్ చేశారు. ఈ విషయాన్ని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అనిల్ పటేల్ ఈటీవీ భారత్?తో తెలిపారు. దీంతో మ్యాచ్ నిర్వాహణపై క్లారిటీ వచ్చేసింది.

# నా కెరీర్ చివరి స్టేజీలో ఉంది

## - వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు
## -చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ

తన కెరీర్ చివరి స్టేజీలో ఉందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అంగీకరించాడు. అయితే వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన తనకు లేదని, సమయం వచ్చినప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో సీఎక్కే విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ తన కెరీర్ చివరి దశలో ఉందని, రిటైర్మెంట్ సమయం దగ్గర పడిందని హింట్ ఇచ్చాడు. ప్రేక్షకులకు ధోని కృతజ్ఞతలు తెలిపాడు.గత నాలుగేళ్ల నుంచి ఐపీఎల్ ప్రారంభం, ముగింపు సమయాలలో చర్చకు వచ్చే అంశం ఎంఎస్ ధోని రిటైర్మెంట్. బుధవారం కేకేఆర్‌పై మ్యాచ్ తర్వాత ధోనీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఎల్లప్పుడూ అభిమానుల నుంచి ప్రేమ పొందుతున్నాను. వారు నన్ను ఎంతగానో ఆదరిస్తున్నారు. అయితే నా వయసు 42 ఏళ్లు అని మర్చిపోకండి. ఇప్పటికే సుదీర్ఘకాలం క్రికెట్ ఆడేశాను. చాలా మందికి నా చివరి మ్యాచ్ ఎప్పుడు అనేది తెలియదు (నవ్వుతూ..). కనుక అభిమానులు వచ్చి నా ఆట చూడాలనుకుంటున్నారని' అన్నాడు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. నేను కెరీర్ చివరి దశలో ఉన్నానన్న విషయాన్ని అంగీకరించక తప్పదు. ఈ వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. ఈ ఐపీఎల్ ముగిసిన తర్వాత 6 నుంచి 8 నెలలు కష్టపడి వర్కౌట్ చేస్తాను. నా శరీరం ఒత్తిడిని తట్టుకోగలదా, ఆడేందుకు సహకరిస్తుందా లేదా అని చూడాలి. అకానీ రిటైర్మెంట్‌పై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదు. అభిమానులు నాపై చూపే ప్రేమ, చూపించే ఆధరణ ఎన్నటికీ మరిచిపోలేదు" అని ధోనీ వ్యాఖ్యానించారు. మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. ఓ దశలో రెండు వందల మార్క్ దాటుతుందనిపించినా.. సీఎస్కే బౌలర్లు చివర్లో కట్టడి చేయడంతో కేకేఆర్ బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయారు. కేకేఆర్ కెప్టెన్ కెప్టెన్ అజింక్య రహానే (48) మరోసారి రాణించాడు. ఆల్ రౌండర్ ఆండ్రే రస్సెల్ (38) పరవాలేదనిపించాడు. మనీష్ పాండే ( 36 నాటౌట్) నెమ్మదిగా ఆడాడు. ఛేజింగ్ లో సీఎస్కే బ్యాటర్ల తడబాటుకు లోనయ్యారు. ఓపెనర్లు ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యారు. ఓ దశలో చెన్నై సూపర్ సూపర్ కింగ్స్ 60 పరుగులకే 5 వికెట్లు కోల్పోవడంతో ఓటమి ఖాయమని అంతా అనుకున్నారు. డెవాల్డ్ బ్రేవిస్ (52 పరుగులు, 25 బంతులు, నాలుగు సిక్సర్లు, నాలుగు ఫోర్లు) అర్ధశతకంతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. పవర్ హిట్టర్ శివమ్ దూబే (45 పరుగులు, 40 బంతులు, మూడు సిక్సర్లు, రెండు ఫోర్లు) 6వ వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం మ్యాచ్ ను సీఎస్కే వైపు తిప్పింది. మరో రెండు బంతులు మిగిలుండగానే 19.4 ఓవర్లలో 8 వికెట్లకు సీఎస్కే 183 పరుగులు చేసి కేకేఆర్ మీద ఉత్కంఠ పోరులో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ.. కెరీర్ చివరి దశలో ఉంది, అయితే నా వయసు 42 ఏళ్లు అని అంతా గుర్తుంచుకోవాలి. ఇప్పుడే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు. వచ్చే సీజన్ వరకు బాడీ సహకరిస్తే బరిలోకి దిగుతానని రిటైర్మెంట్ ఊహాగానాలకు మరోసారి చెక్ పెట్టాడు.




# కెప్టెన్‌గా కేఎల్ రాహుల్..?



## - ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపికపై కసరత్తు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. రోహిత్ శర్మ ఆకస్మిక నిర్ణయంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది.ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా ఇటీవల టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియా గడ్డపై 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ వైఫల్యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలోనే భారత సెలెక్టర్లు టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త జట్టును తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు.ఓవైపు ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతుండగానే మరోవైపు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయడంపై సెలెక్టర్లు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తమ ప్రణాళికలను రోహిత్ శర్మకు స్పష్టంగా తెలియజేయడంతోనే అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు అర్థమవుతోంది. మరో వారం రోజుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత టెస్ట్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది.టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌తో పాటు జస్‌ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి. వర్క్‌లోడ్‌లో భాగంగా అతను రెండు టెస్ట్‌ల వరకు దూరమయ్యే ఛాన్స్ ఉంది. కాబట్టి శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో ఒకరి టెస్ట్ కెప్టెన్సీ దక్కవచ్చు. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తే కేఎల్ రాహుల్‌కు టెస్ట్ కెప్టెన్సీ దక్కుతుంది. అలా కాకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటే శుభ్‌మన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు దక్కుతాయి.ఓపెనర్‌గా రోహిత్ శర్మ స్థానంలో సాయి సుదర్శన్ భారత జట్టులోకి రావచ్చు. అతనితో పాటు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్‌లు బ్యాటర్లుగా అవకాశం అందుకోనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కవచ్చు. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా ఎంపికవచ్చు. జూన్ 20 నుంచి భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. 2007 తర్వాత భారత్ ఇప్పటి వరకు ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవలేదు. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టు అంచనా:కేఎల్ రాహుల్(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్.



# టెస్టు జట్టు కెప్టెన్ ఎవరు?

రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి సంచలనం సృష్టించాడు. రోహిత్ ఇప్పటికే టీ20 క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. ఇప్పుడు టెస్టు క్రికెట్ నుంచి కూడా తప్పుకుంటున్నట్టు ప్రకటించేశాడు. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు ముందు రోహిత్ ఈ ప్రకటన చేయడం అందరినీ ఆశ్చర్యపరించింది. రోహిత్ శర్మ తర్వాత భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ కాగల ఆటగాళ్లు ఎవరు అనే చర్చ మొదలైంది. గత సిరీస్‌ల ఓటమి తర్వాత టెస్టుల విషయంలో బారత్‌పై చాలా ఒత్తిడి ఉంది. అందుకే ఈ బాధ్యతలు చేపట్టే వాళ్లు ఆ ఒత్తిడిని తట్టుకొని జట్టును నడిపించాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత, టెస్ట్ జట్టుకు కెప్టెన్ అయ్యే ఛాన్స్ ఉన్న ఆటగాళ్లలో మొదటి స్థానంలో ఉన్నది జస్ప్రీత్ బుమ్రా. బుమ్రా టెస్ట్ జట్టుకు వైస్ కెప్టెన్ ఉన్నాడు. అతను 3 టెస్ట్ మ్యాచ్‌లకు కెప్టెన్‌గా కూడా చేశాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తన నాయకత్వంతో అందరినీ ఆకట్టుకున్నాడు. అందుకే బుమ్రా కెప్టెన్సీ రేసులో ముందు వరుసలో ఉన్నాడు. 2024-25లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్ట్‌లో అతను భారత జట్టుకు నాయకత్వం వహించాడు. ఆ మ్యాచ్‌లో భారతదేశం 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. టీమ్ ఇండియా 'ప్రిన్స్' అని కూడా పిలుచుకునే శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకున్నాడు. చాలా తక్కువ సమయంలోనే భారత వన్డే జట్టులో వైస్ కెప్టెన్ స్థాయికి ఎదిగాడు. టీ20 ఫార్మాట్‌లో టీమ్ ఇండియా కెప్టెన్‌గా గిల్ చేశాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహిస్తున్నాడు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, తదుపరి ప్రపంచ ఛాంపియన్‌షిప్ సైకిల్‌కు సెలెక్టర్లకు కొత్త, యువ కెప్టెన్‌పై దృష్టి పెట్టే ఛాన్స్ ఉంది. ఆ కోణంలో చూసుకుంటే రాబోయే కొంతకాలంలో గిల్‌ను కొత్త కెప్టెన్‌గా సిద్ధం చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయని అంటున్నారు. 2025-26 సీజన్ కోసం శ్రేయస్ అయ్యర్ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి తిరిగి వచ్చాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా తరపున అయ్యర్ అత్యధిక పరుగులు(243) సాధించాడు. అయ్యర్లో ఐపీఎల్ లో కూడా చాలా కెప్టెన్సీ అనుభవాన్ని సంపాదించాడు. రిషబ్ పంత్ కూడా కెప్టెన్సీ రేసులో ఉంటాడు. అతని దూకుడు భారత టెస్ట్ జట్టుకు విజయవంతమైన కెప్టెన్‌గా మారడానికి సహాయపడుతుంది. రోహిత్ శర్మ 2013 నవబర్ 6న టెస్టు క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు. విండీస్‌తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ ద్వారా అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లోనే దుమ్ముదులిపాడు. 177 పరుగులు సాధించాడు. 2022లో టెస్టు కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్ నుంచి టెస్టు జట్టుకు కెప్టెన్‌గా వ్యవరిస్తున్నాడు. టెస్టు ప్లేయర్‌గా, టెస్టు జట్టు కెప్టెన్‌గా చాలా రికార్డులు రోహిత్ శర్మ పేరిట ఉన్నాయి. స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా ఉన్న ఏ సిరీస్‌ను కూడా రోహిత్ శర్మ ఓడిపోలేదు.


తెలుగు-వెలుగు

## నా మహాభారతంలో నేనే కృష్ణుడిని మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్



మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు.అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.

# హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి




**- జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ– వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷–లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా వ్రాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్–ప్రొడక్షన్, ÷ఎ÷ఎ, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ –టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గిస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.

## ఇట్స్ న్యూ బిగినింగ్.. సమంత ఆసక్తికర పోస్ట్



ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు– బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు– ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె–స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

## పిల్లలను కనడం... ఓ పెద్ద టాస్క్: దీపిక




బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె–రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క–టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.

## పాక్ నటుల వ్యాఖ్యలపై మండిపడ్డ సినీ వర్కర్స్





**- వారికి భారత్‌లో చోటు ఇవ్వొద్దని నిర్ణయం**

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉండడం మాత్రమే కాదు.. ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయులెవరూ వీరిని అభిమానించొద్దు. కళ పేరుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకో వాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం భారతీయ గాయనీ గాయకులు పాక్ సింగర్స్‌తో వేదికలను పంచుకోవద్దని సూచిం చింది. జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.